ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -332 పేజీలు - 08 వెల - 06/-
శుక్రవారం 7 మార్చి 2025

# మెట్రో రైలివ్వండి

**ఏపీకి సహకరిస్తున్నారంటూ కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కి ధన్యవాదాలు తెలిపిన చంద్రబాబు**

**మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదమయ్యాయని వెల్లడి**

**సామాజిక, ఆర్థిక, అభివృద్ధి ప్రాజెక్టుల గురించి చర్చించినట్లు వెల్లడి**



మార్చి, 06, రిపబ్లిక్ న్యూస్ :-
కేంద్ర పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢిల్లీలో కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి... కేంద్రమంత్రితో చర్చించారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులపై మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, ఆర్థిక వృద్ధిని పెంపొందించడానికి, పట్టణాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి ఈ ప్రాజెక్టులు కీలకమైనవని అన్నారు. ఈ ప్రాజెక్టులను వెంటనే ఆమోదించి, ఆర్థిక సాయం అందించండి. మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, పట్టణీకరణ సవాళ్లను పరిష్కరించడంలో ఈ ప్రాజెక్టుల ప్రాముఖ్యతను వివరిస్తూ ఒక నోట్‌ను కేంద్రమంత్రికి సమర్పించినట్లు తెలిపారు. రాష్ట్ర విభజనకు ముందు హైదరాబాద్ మెట్రో రైలు ఆమోదించారు. విశాఖపట్నం, విజయవాడ ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. కీలక పారిశ్రామిక కేంద్రమైన విశాఖపట్నంలో రోజురోజుకు ట్రాఫిక్ రద్దీ పెరుగుతోందని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తికానుందున, అప్పట్లోగా మెట్రో కారిడార్‌ను జాతీయ రహదారులతో అనుసంధానించడం చాలా ముఖ్యమని తెలిపారు. మొదటి దశలో ప్రధాన పట్టణ కేంద్రాలను అనుసంధానించడం లక్ష్యమని పేర్కొన్నారు. విమానాశ్రయం వరకు విస్తరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. రాజధాని అమరావతికి గేట్ వేగా విజయవాడ మెట్రో వ్యవస్థ ఏర్పాటుతో ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేయాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. విజయవాడ పరిసరాల్లో ఆర్థికవృద్ధికి తోడ్పడటానికి ఇది చాలా అవసరమన్నారు.

# అమెరికా సుంకాలపై అధ్యయనం చేస్తున్నాం

**బాధ్యతగా ఎపికి సహకారం అందిస్తున్నాం**

**బడ్జెట్‌పై దేశవ్యాప్తంగా చర్చ చేస్తున్నాం**

**మీడియాతో కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్**



**విశాఖపట్నం,మార్చి, 06, రిపబ్లిక్ న్యూస్ :-**
భారత్‌పై అమెరికా సుంకాల మోతపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. సుంకాల విషయమై చర్చలకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రులతో ఆయన చర్చలు జరుపుతున్నారని చెప్పారు. భారత్ ఎగుమతుల విషయాన్ని దృష్టిలో ఉంచుకుని చర్చలు ఉంటాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, లాయర్లు, వ్యాపార సంఘాల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేస్తామని స్పష్టం చేశారు. ఆర్థిక వేత్తలు, వివిధ వర్గాల మేధావులతో కేంద్ర బడ్జెట్‌పై విశాఖలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. మిగతా 2లో...

# వైరం నిజమే

**ఎన్టీఆర్ దగ్గర ఇద్దరమూ తర్ఫీదు పొందాం**

**ఎన్టీఆర్ ఆదేశాలను తప్పకుండ పాటించేవాళ్లం**

**దగ్గుబాటిలో ఇంతటి డెప్త్ ఉందనుకోలేదు**

**ప్రపంచచరిత్ర పుస్తకావిష్కరణలో సిఎం చంద్రబాబు**



విశాఖపట్నం,మార్చి, 06, రిపబ్లిక్ న్యూస్ :- మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రపంచతత్వం, నాయకత్వంపై అధ్యయనం చేసి పుస్తకం రాశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రతి అంశాన్ని లోతుగా విశ్లేషిస్తారని. మిగతాది 2లో...

# బ్యాంకింగ్ వ్యవస్థలోకి 1.9 లక్షల కోట్లు తేనున్న ఆర్బీఐ

**బ్యాంకింగ్ వ్యవస్థలోకి నిధులు జొప్పించేందుకు ఆర్బీఐ చర్యలు**

**ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ ద్వారా ప్రభుత్వ సెక్యూరిటీల కొనుగోలు**

దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థలోకి భారీగా నిధులను జొప్పించేందుకు ఆర్బీఐ మరోసారి చర్యలు ప్రకటించింది. ఏ విధంగా బ్యాంకింగ్ వ్యవస్థలకు నిధులు అందుబాటులోకి తీసుకొస్తామనే ప్రక్రియను వెల్లడించిందిమిగతాది 2లో...



# బదిలీ షేర్లపై స్టే విధించండి

**అక్రమంగా షేర్లను బదిలీ చేసుకున్నారు**

**విజయమ్మ, షర్మిల షేర్ల బదిలీపై**

**హైదరాబాద్ ట్రైబ్యునల్‌లో జగన్ పిటిషన్**

**విచారణ ఎప్రిల్ 3కు వాయిదా**



2లో

# ఎమ్మెల్సీగా నాగబాబు అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది జనసేన ఎమ్మెల్యేల సంతకాలు

**ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్లకు ఎన్నికలు**

**జనసేన నుంచి నాగబాబుకు చాన్స్**

**నాగబాబు నామినేషన్ పత్రాలు సిద్ధం చేస్తున్న జనసేన వర్గాలు**



2లో

# క్యూఆర్ కోడ్ తో రేషన్ కార్డులు

**గత ప్రభుత్వం రేషన్ బియ్యం విషయంలో ఆర్గనైజ్డ్ మాఫియాను తయారుచేసింది: నాదెండ్ల మనోహర్**

**అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి నాదెండ్ల సమాధానం**

**గత ఐదేళ్లలో 76,854 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేశారని వెల్లడి**

**కూటమి ప్రభుత్వం వచ్చిన ఆర్నెల్లలోనే 60 వేల మెట్రిక్ టన్నులు సీజ్ చేశారని వివరణ**



2లో

# వర్సిటీల్లో ఖాళీలు వాస్తవమే... ఈ ఏడాదే భర్తీ చేస్తాం

**: మండలిలో నారా లోకేశ్**

**శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు లోకేశ్ సమాధానం**

**వర్సిటీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వెల్లడి**

**3,282 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరణ**



అమరావతి, మార్చి, 06, రిపబ్లిక్ న్యూస్ :-
విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సాంకేతిక విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య, ఉద్యోగుల వివరాలు, ఖాళీల భర్తీ, యూనివర్సిటీల అభివృద్ధిపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. మిగతా 2లో...

# ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

**రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం న్యాయపరమైన చిక్కులు లేకుండా మెరుగులు దిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశాలు**

హైదరాబాద్,మార్చి, 06, రిపబ్లిక్ న్యూస్ :-
ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ముసాయిదా బిల్లుకు న్యాయపరమైన చిక్కులు లేకుండా తుది మెరుగులు దిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. బడ్జెట్ సమావేశాల నిర్వహణ, ఆ సమావేశాల్లో ప్రవేశపెట్టాల్సిన బిల్లులపై కూడా ఈ మంత్రివర్గ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డుకు సంబంధించి ఎండోమెంట్ సవరణ బిల్లుపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది.



# క్యూఆర్ కోడ్ తో రేషన్ కార్డులు

శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆహారం, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం రేషన్ బియ్యం విషయంలో ఆర్గనైజ్డ్ మాఫియాను తయారుచేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో 76,854 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేస్తే..... కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే 60 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేసిందని చెప్పారు. అంతేకాకుండా వారిపై క్రిమినల్ కేసులతో పాటు పీడీ యాక్ట్ ఉపయోగించడం జరిగిందని తెలిపారు.

"రాష్ట్రంలో 2019-2024 మధ్య పౌరసరఫరాల దాడులలో 76,854 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ అరెస్ట్ అయిన వారి సంఖ్య 9,664 మంది. ఇందులో 148 మందిని రెండుసార్లు కంటే ఎక్కువ పర్యాయాలు అరెస్ట్ చేశారు. వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు జిల్లా సెషన్స్ కోర్టు ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయి. బియ్యంతో పాటు 512 వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. కాకినాడలో 50 వేల మెట్రిక్ టన్నులు బియ్యం జప్తు చేశారు. ఇందులో 25 వేల 386 మెట్రిక్ టన్నులు పీడీఎస్ బియ్యంగా గుర్తించారు. 13 సంస్థలపై కేసు నమోదైంది. క్షేత్రస్థాయిలో ఇప్పటికీ రేషన్ బియ్యం కోసం ఎదురుచూసే వాళు ఉన్నారు. త్వరలో క్యూఆర్ కోడ్ తో కొత్త రేషన్ కార్డులు అందిస్తాం" అని నాదెండ్ల వివరించారు.

## వర్సిటీల్లో ఖాళీలు వాస్తవమే... ఈ ఏడాదే భర్తీ చేస్తాం: మండలిలో లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)యూనివర్సిటీల్లో ఖాళీలు ఉన్నమాట వాస్తవమేనని తెలిపారు. ఈ ఏడాది ఖాళీలన్నీ భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. వన్ మ్యాన్ కమిషన్ రిపోర్ట్ వచ్చిన వెంటనే ఆ ప్రక్రియ కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు. "ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్ విషయానికి వస్తే పరిశ్రమ నిపుణులతో ప్రాక్టీషనర్స్ పాఠాలు చెబితే బాగుంటుందని భావిస్తున్నాం. అక్రిడేషన్, క్వాలిటీ అస్యూరెన్స్ కూడా చాలా అవసరం. అది కూడా తీసుకువస్తున్నాం. ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్, కెపాసిటీ బిల్డింగ్, వారికి కావాల్సిన ఇంటర్నేషనల్ ఎక్స్ పోజర్ విజిట్ వంటివన్నీ ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. డిజిటల్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ చేస్తాం. బడ్జెట్ లో కూడా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసేందుకు రూ.2వేల కోట్లు కేటాయించడం జరిగింది. మౌలికవసతులు, పరిశోధనల కోసం ఆ నిధులను ఖర్చుపెడతాం. కేంద్ర కూడా అనేక కార్యక్రమాల కింద విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయిస్తోంది. వాటిని జతపరచి కార్యక్రమాలు చేపడతాం. విశ్వవిద్యాలయాల్లో నియామకాల అంశం కూడా కోర్టులో ఉంది. దీనిపై ఏజీతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. విశ్వవిద్యాలయాల్లో 4,330 శాంక్షన్ పోస్టులు ఉంటే కేవలం 1,048 పోస్టులు భర్తీ చేశారు. 3,282 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేస్తాం.

ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్స్ లో ఏపీ 9వ స్థానంలో ఉంది. 3 వ స్థానానికి తీసుకురావాలనేది లక్ష్యం. క్యూఎస్ ర్యాంకింగ్ లో టాప్-100లో ఒక ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం" అని అన్నారు.

## ఎమ్మెల్సీగా నాగబాబు అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది జనసేన ఎమ్మెల్యేల సంతకాలు

అమరావతి, మార్చి, 06, రిపబ్లిక్ న్యూస్ :-
ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్లకు ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఇటీవలే నోటిఫికేషన్ వచ్చింది. జనసేన పార్టీ నుంచి నాగబాబుకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో, ఎమ్మెల్సీగా నాగబాబు నామినేషన్ కు అవసరమైన పత్రాలను జనసేన వర్గాలు సిద్ధం చేస్తున్నాయి. తాజాగా, ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది జనసేన ఎమ్మెల్యేలు సంతకాలు చేశారు. సంతకాలు చేసిన వారిలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, పంతం నానాజీ, లోకం నాగమాధవి, ఆరణి శ్రీనివాసులు, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, అరవ శ్రీధర్, బత్తుల బలరామకృష్ణ ఉన్నారు.

# బ్యాంకింగ్ వ్యవస్థలోకి 1.9 లక్షల కోట్లు తేనున్న ఆర్బీఐ

(మొదటి పేజీ తరువాయి)

బహిరంగ మార్కెట్ కార్యక్రమాల ద్వారా సెక్యూరిటీల కొనుగోలు, డాలర్, రూపాయి స్వాప్ వంటి చర్యల ద్వారా నెల రోజుల్లో మొత్తం రూ.1.9 లక్షల కోట్లు బ్యాంకులకు అందుబాటులోకి తీసుకురావాలని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నిర్ణయించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 28న పది బిలియన్ డాలర్లకు సమానమైన డాలర్ %-% రుపాయి స్వాప్ వేలాన్ని నిర్వహించిన ఆర్బీఐ .. లిక్విడిటీని మరింత పెంచాలని మరోసారి చర్యలు తీసుకుంది. ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ ద్వారా మొత్తం రూ.1 లక్ష కోట్లకు సమానమైన ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేస్తామని ఆర్బీఐ ప్రకటించింది. రూ.50వేల కోట్ల చొప్పున రెండుసార్లుగా మార్చి 12, మార్చి 18 తేదీల్లో ఈ సెక్యూరిటీస్ కొనుగోళ్ల ప్రక్రియను చేపట్టనున్నట్లు వెల్లడించింది. దీంతో పాటు మార్చి 24న మరో పది బిలియన్ డాలర్ల యూఎస్డీ, ఐఎన్ఆర్ బై, సెల్ స్వాప్ వేలాన్ని కూడా నిర్వహించనుంది. నగదు లభ్యతను ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని ఆర్బీఐ తెలిపారు.

## మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలు 200కు పెంపు




అమరావతి, మార్చి, 06, రిపబ్లిక్ న్యూస్ :-
మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలు 200కు పెంచినట్టు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ ఏడాది జనవరిలో 161 సేవలతో ప్రారంభించిన 'మనమిత్ర' అనతి కాలంలోనే 200 సేవలు అందించే అద్భుతమైన మైలురాయి సాధించిందన్నారు. ఏపీలో డిజిటల్ గవర్నెన్స్ శక్తికి ఇదో నిదర్శనమని చెప్పారు. పౌర సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడం, సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజలకు సౌలభ్యం, పారదర్శకతను పెంచుతుందని అభిప్రాయపడ్డారు. సామాన్యుల ప్రయోజనం కోసం పౌర, కేంద్రీకృత సేవలను తాము విస్తరిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. మన మిత్ర కోసం 955 2300 009కు సందేశం పంపాలని సూచించారు.

-------------

## అసెంబ్లీలో నిలదీస్తారనే భయంలో జగన్: ఆది

అమరావతి, మార్చి, 06, రిపబ్లిక్ న్యూస్ :- జగమంతా ఈ జగములో చేయనన్ని తప్పులు వైకాపా అధినేత జగన్ చేశారని భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి విమర్శించారు. తన తప్పులను అసెంబ్లీలో ప్రశ్నిస్తారనే భయంతోనే జగన్ అసెంబ్లీకి రాకుండా తప్పించుకొని తిరుగుతున్నారని ఆరోపించారు. రాష్ట్రం బాగు కోసం జగన్ అసెంబ్లీకి రావాలని ఆదినారాయణరెడ్డి ఆహ్వానించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్ర స్థాయిలో ఖండించారు. జనసేన 21 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాల్లో పోటీ చేసి ఘన విజయం సాధించిందని, వైకాపా 175 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తే కేవలం 11 సీట్లు మాత్రమే గెలిచిందని గుర్తు చేశారు.

# అమెరికా సుంకాలపై అధ్యయనం చేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏపీకి కేంద్రంతో ముడిపడిన ప్రతి ప్రాజెక్టుకు ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నట్టు పునరుద్ఘాటించారు. విశాఖ ఉక్కు పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. 'ఏటా బడ్జెట్ టేబుల్ చేశాక మధ్యలో గడువు ఉంటుంది. మళ్లీ పార్లమెంట్ మొదలయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుంది. ఆ తర్వాత ఆమోదం ఉంటుందన్నారు. ముఖ్యమైన అభిప్రాయాలు, సూచనలొస్తే సవరణలు చేసి బడ్జెట్‌ను ఆమోదిస్తాం. ప్రభుత్వ ఖర్చులతో రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. జల్‌జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగునీరు అందిస్తున్నాం. మనం ఉపయోగించుకున్న వాటికే పన్ను చెల్లిస్తాం. కారు కొంటే దానిపైనే పన్ను చెల్లిస్తాం.. కొనని వారు చెల్లించరు. రోడ్డు వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారు. ప్రజలు పన్నులు చెల్లిస్తేనే రహదారులు నిర్మించగలిగేది' అని ఆర్థిక మంత్రి వివరించారు.కేంద్ర ప్రభుత్వంగా కాదు.. మా బాధ్యతగా ఆంధ్రప్రదేశ్‌కు సహకారం అందిస్తున్నాం అని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్..అన్నారు.. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరవాత దేశ వ్యాప్తంగా చర్చలు నిర్వహిస్తున్నాం. మొదట ముంబైలో.. రెండో చర్చ విశాఖ లో నిర్వహించాం అన్నారు.. విశాఖలో బడ్జెట్ పై వివిధ వర్గాల ప్రజలను కలసి వారి సలహాలు, సూచనలు తీసుకున్నాం అన్నారు.. ఇక, పోలవరం ప్రాజెక్ట్ కి అధిక ప్రాధాన్యత ఇచ్చాం.. కేంద్ర ప్రభుత్వంగా కాదు, మా బాధ్యతగా సహకారం అందిస్తున్నాం అన్నారు.. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ కు ఎక్కువ మొత్తం కేటాయించాం.. స్టీల్ ఎ÷-లాంట్ ను పునరాభివృద్ధి చేయడానికి 11 వేల కోట్ల సహకారం అందిస్తున్నాం.. పారిశ్రామిక కారిడార్ కు.. కేంద్ర ప్రభుత్వం నుంచి అమరావతి రాజధానికి కూడా సహకారం అందిస్తున్నాం. కేంద్రం, రాష్ట్రం కలిసి చేస్తున్న అన్ని ప్రాజెక్టులకు లోటు లేకుండా కేటాయింపులు చేస్తున్నాం అన్నారు. అయితే, సాంకేతిక సమస్యలు వలన పోలవరం ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందన్నారు నిర్మలా సీతారామన్.. విభజన సమయంలో పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చాము. ఖచ్చితంగా పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తాం. అది జాతీయ ప్రాజెక్ట్ అని స్పష్టం చేశారు.. ఇక, 12 లక్షలు వరకు టాక్స్ కట్టే అవకాశం లేకుండా వెసులుబాటు ఇచ్చాము. సర్వీస్ సెక్టార్ లో నిర్దిష్టమైన ఆదాయం వస్తుంది. ఇతర దేశాలు తరహాలో మన దేశం అభివృద్ధి చెందాలి అంటే ఆదాయ వనరులు పెంచుకోవాలని సూచించారు.. మరోవైపు.. నేను పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో నివసించి అక్కడ నీటి కష్టాలు అనుభవించాను. జల్ జీవన్ మిషన్ ద్వారా నేరుగా ఇంటికి మంచినీరు ఇచ్చే బృహత్తర ప్రాజెక్టును చేపడుతున్నాము. ఆత్మ నిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా లాంటి కార్యక్రమాలు చేపట్టకపోతే వినాయక చవితికి విగ్రహం తయారుచేసే మట్టిని కూడా ఇతర దేశాలు నుంచి తెచ్చుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.. విశాఖకు సమీపంలో ఫార్మా రంగం అభివృద్ధికి బల్క్ డ్రాగ్ పరిశ్రమలు విస్తృత పరిచామని వెల్లడించారు..మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో సుంకాలు పెరిగే అవకాశం ఉందన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా.. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లి అక్కడ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారు. అమెరికా సుంకాల పెంపు ప్రభావం మన దేశ ఆర్థిక స్థితి మీద పడుతుందన్నారు.. నూతన పద్ధతులు ద్వారా ఆదాయపను చెల్లింపు విధానం అనేది పన్ను చెల్లింపుదారులకు సులభతరమైన మార్గంగా చేశామని తెలిపారు.. మూడు కోట్ల మంది మాత్రమే పన్ను చెల్లిస్తున్నారు.. కొత్త పన్ను వెసులుబాటు ద్వారా ఈ సంఖ్య మరింత తగ్గుతుందని ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

# వైరం నిజమే






ఆయన పుస్తకం రాస్తారని ఎప్పుడూ అనుకోలేదని.. వెంకటేశ్వరరావులో ఇంత డెప్త్ ఉందని తెలియదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలోని గీతం యూనివర్సిటీలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సీఎం చంద్రబాబు , మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి,ఎంపి శ్రీభరత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. దగ్గుబాటి వెంకటేశ్వరరావు తమ కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి అని, వెంకటేశ్వరరావు నా తోడల్లుడు. ఎన్టీఆర్ వద్ద ఇద్దరం అన్నీ నేర్చుకున్నాం. ఆయన పుస్తకం రాస్తారని నేనెప్పుడూ అనుకోలేదు. రచయిత కానటువంటి రచయిత వెంకటేశ్వరరావు. ఎవరూ చేయని సాహసాన్ని ఆయన చేశారు. ప్రపంచ చరిత్రలో ఆది నుంచి ఇప్పటి వరకు మొత్తం వివరాలను పుస్తకంలో పొందు పరిచారు. ఎన్టీఆర్ అప్పజెప్పిన బాధ్యతలు నెరవేర్చేవాళ్లమి చెప్పారు. ఎన్ని కష్టాలున్నా సంతోషంగా కనిపిస్తారు. కలిసి 40 ఏళ్లు ఉన్నామని.. ఆయనలో ఇంత డెప్త్ ఉందని.. పుస్తకం రాస్తారని ఎప్పుడూ ఊహించలేదని అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఒక డాక్టరని.. ఆయన లైఫ్‌ను చాలా బాగా గడుపుతారని, ఆయన డాక్టర్ ప్రాక్టీస్ చేయకుండా సినిమాలు తీశారని.. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, మంత్రిగా పనిచేశారని, ఒకసారి లోక్ సభ, మరోకసారి రాజ్యసభ మెంబర్‌గా ఉన్నారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఇప్పటి వరకు ఆయన ఐదు పుస్తకాలు రాశారన్నారు. మొదటిది 'చరిత్రలో కొన్ని నిజాలు' రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 'ఏర్పాటు వాదం ఎందుకొచ్చింది' పుస్తకం రాశారని.. మూడో పుస్తకం.. 'ప్రపంచ తత్వం.. నాయకత్వం' రాశారన్నారు. నాలుగోది.. 'ప్రపంచ దేశాలు..పాలనా వ్యవస్థలు' రాశారు. ఇప్పుడు 'ప్రపంచ చరిత్ర' ఆది నుంచి నేటి వరకు పుస్తకం రాశారని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనతో అందరం ఆవేదన చెందాం. గీతం వంటి ఉత్తమ విద్యాసంస్థను ఏం చేశారో చూశారు. ఇటీవల ఎన్నికల్లో దగ్గుబాటి పురందేశ్వరి చొరవను అందరం చూశాం. రాష్ట్ర ప్రజలకు మంచి చేసేందుకు అది ఉపయోగపడిందని చంద్రబాబు అన్నారు. తెలుగులో దగ్గుబాటి రాసిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. రాబోయే తరాలకు జ్ఞానం, విజ్ఞానం అందించాలని మన పెద్దలు ఎప్పుడూ చెబుతుంటారని.. ప్రపంచ చరిత్రలో జరిగిన పరిణామ క్రమాన్ని సరళమైన భాషలో తీసుకురావడం ముదావహమని కొనియాడారు. భారత చరిత్రను కూడా రాయాలని ఈ సందర్భంగా దగ్గుబాటి వెంకటేశ్వరరావును వెంకయ్య కోరారు.

భారత దేశచరిత్రలో విజయాలు సాధించిన ఎందరి గురించో మనం విన్నామని.. అలాంటి గాథలను ఒక చోట చేర్చి వెంకటేశ్వరరావు పుస్తకం రాశారని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మరింత అధ్యయనం చేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాలన సహా అన్ని విషయాలు రాయాలని ఆమె కోరారు.

# బదిలీ షేర్లపై స్టే విధించండి

హైదరాబాద్,మార్చి, 06, రిపబ్లిక్ న్యూస్ :-
షేర్ల బదలాయింపునకు సంబంధించి హైదరాబాద్‌లోని జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)లో వైకాపా అధినేత జగన్ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ వాయిదా పడింది. కౌంటర్ దాఖలు చేసేందుకు వాద, ప్రతివాదులు సమయం కోరడంతో తదుపరి విచారణను ఎన్‌సీఎల్‌టీ ఏప్రిల్ 3కి వాయిదా వేసింది. తన పేరు మీద, వైఎస్ భారతి పేరు మీద ఉన్న షేర్లను తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిల అక్రమంగా బదిలీ చేసుకున్నారని పిటిషన్ దాఖలు చేశారు. కనీసం తన సంతకాలు లేకుండా షేర్ల బదిలీ జరిగిందని తెలిపారు. విజయమ్మ, షర్మిల, సండూర్ పవర్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌ను ప్రతివాదులుగా పేర్కొన్నారు. బదిలీ చేసుకున్న షేర్లపై స్టే విధించాలని గత వారం జగన్... మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. తాజా పిటిషన్‌తో పాటు.. మధ్యంతర పిటిషన్లపైనా కౌంటర్‌లు దాఖలు చేయడానికి వాద, ప్రతివాదులు గడువు కోరడంతో తదుపరి విచారణను వచ్చే నెల 3కి వాయిదా పడింది. వైఎస్ ఫ్యామిలీలో ఆస్తి వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. వైఎస్ విజయలక్ష్మి, షర్మిల షేర్లను అక్రమంగా బదిలీ చేసుకున్నారంటూ నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌ను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశ్రయించారు. గురువారం ఈ కేసుపై ఎన్సీఎల్టీ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తల్లి విజయలక్ష్మి, చెల్లి షర్మిల షేర్లు అక్రమంగా బదిలీ చేసుకున్నారంటూ జగన్ పిటిషన్‌లో తెలిపారు. షేర్ల బదిలీ పక్రియను వెంటనే రద్దు చేయాలని కోరారు. మరోవైపు జగన్‌తో సహా షర్మిల, ఇతర ప్రతివాదులు ఎన్సీఎల్టీలో మధ్యంతర పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి వాదిప్రతివాదులు సమయం కోరారు. అయితే, సరస్వతి పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వాటాల బదలాయింపులో షర్మిలను జగన్ అనవసరంగా లాగుతున్నారని ఇటీవల వైఎస్ విజయలక్ష్మి పేర్కొన్నారు. జగన్, తన భార్య భారతి రెడ్డి ట్రైబ్యునల్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని విజయలక్ష్మి నివేదించారు. సరస్వతి వాటాలపై సర్వహక్కులూ తనవేనని పేర్కొన్న విజయలక్ష్మి.. ఆస్తి వివాదాలతో తనను కోర్టులో నిలబెట్టారని, పిల్లల మధ్య వివాదంతో ఏ తల్లీ కోరుకోని విధంగా నిస్సహాయంగా కోర్టులో నిలబడాల్సి వచ్చిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## విద్యార్థుల ఆత్మహత్యలు బాధాకరం

### ఘటనలపై పూర్తిస్థాయి విచారణ : మంత్రి నారా లోకేశ్



అమరావతి, మార్చి, 06, రిపబ్లిక్ న్యూస్ :- విద్యాసంస్థల్లో పిల్లలు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని మంత్రి లోకేశ్ అన్నారు కళాశాల విద్యార్థుల ఆత్మహత్యలపై శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు ప్రశ్నించారు. వారి ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. పలు సమస్యలతో పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. ర్యాగింగ్, ఒత్తిడి, ఫీజుల చెల్లింపు వల్ల ఎక్కువగా పిల్లలు ఆత్మహత్యలకు కారణాలవుతున్నాయన్నారు. పాఠశాల విద్యలోనూ మానసికంగా వేధిస్తున్నారనే అంశాలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు.స్కూళ్లలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నామని నారా లోకేష్ అన్నారు. పిల్లల్లో విద్యాపరంగా ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం చాలా సీరియస్‌గా భావిస్తుందని పేర్కొన్నారు. ఆత్మహత్యలపై నివారణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలపైనా ఉందని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలకు 12 లక్షల మంది పిల్లలు దూరమయ్యారని అన్నారు. చాలా మంది ప్రైవేటు విద్యా సంస్థలవైపు వెళ్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, టీచింగ్ స్టాఫ్ పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# వాణిజ్య ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శాంతి ఫ్ కళ**

**ప్రైవేటు ఆస్పత్రులకు, నర్సింగ్ హోమ్, డయాగ్నోసిక్ సెంటర్లకు హెచ్చరిక**



**కర్నూలు ప్రతినిధి మార్చి 06 (రిపబ్లిక్ న్యూస్):** వాణిజ్య ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తప్పవని కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శాంతి కళ హెచ్చరించారు. నేడు గురువారం కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ...జిల్లా పరిధిలోని ప్రైవేటు ఆసుపత్రులు , నర్సింగ్ హోమ్ లు, డయాగ్నొస్టిక్ సెంటర్లు లింగ నిర్ధారణ పై వాణిజ్య ప్రకటనలు ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లింగ నిర్ధారణ పరీక్షలను ప్రోత్సహించేలా గోడపత్రికలు అంటించినా,హోర్డింగులు పెట్టినా,వాణిజ్య ప్రకటనలు చేసినా పి.సి %డ% పి.యన్.డి.టి చట్ట ప్రకారం నిర్వాహకులపై చర్యలు తీసుకోబడునని, నిబంధనలను అతిక్రమిస్తే 3 నుండి 5 సం %××% జైలు శిక్ష , రూ. 50 వేల నుంచి లక్ష వరకు జరిమానా విధించబడునని తెలిపారు.

# పేపర్ ప్రెజెంటేషన్ మొదటి బహుమతులు

## ఆర్ జి యమ్, శాంతిరాం విద్యార్థులు,




**పాణ్యం ప్రతినిధి, మార్చి,6,ప్రజా రిపబ్లిక్ న్యూస్,:** స్థానిక శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాలలో అటానమస్, మొదటి సంవత్సరం యమ్ బి ఏ విభాగం విద్యార్థులు, స్థానిక ఆర్.జి.ఎం. ఇంజనీరింగ్ కళాశాల నిర్వహించిన మాన్‌మీట్‌లో పాల్గొన్నారు. ఎస్.ఎండీ.తస్నీమ్ మరియు ఎస్.కె,జబీనా పేపర్ ప్రెజెంటేషన్ ఈవెంట్‌లో మొదటి బహుమతిని గెలుచుకున్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ ఈ రకమైన ఈవెంట్‌లలో పాల్గొనడం వల్ల మెరుగైన జ్ఞానం, నెట్‌వర్కింగ్ అవకాశాలు, వృత్తిపరమైన అభివృద్ధి మరియు నిపుణులు మరియు సహచరుల నుండి నేర్చుకునే అవకాశం, చివరికి వారి విద్యా మరియు కెరీర్ అవకాశాలను పెంచడం వంటివి మెరుగుపడుతుందని, మా కళాశాలలో విద్యార్థులను విద్యా విషయాలలో ప్రోత్సహించడమే కాకుండా వివిధ కళాశాలల్లో జరిగే సహ పాఠ్య మరియు పాఠ్యేతర కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నామని వివరించారు. గెలిచిన విద్యార్థినిలను, ప్రోత్సహించినందుకు విభాగాధిపతి డాక్టర్ ఎ.కె.నీరజా రాణిని, మరియు ఇతర విభాగ అధ్యాపకుల కృషిని ప్రిన్సిపాల్ అభినందించారు.హెచ్ఓడీ డా.ఎ. కె. నీరజా రాణి మాట్లాడుతూ, ఈ రకమైన కార్యక్రమాలు విద్యార్థులకు ఆ జ్ఞానాన్ని పొందే మార్గాలలో ఒకటి. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా వారు ఎక్కడున్నారో, ఇతర విద్యార్థులతో పోటీపడేలా ఏం అభివృద్ధి చేసుకోవాలో వారికి అవగాహన కలుగుతుంది అని పేర్కొన్నారు.

# ప్రభుత్వ అనుమతులు లేని డయాగ్నొస్టిక్ సెంటర్స్ సీజ్ చేయాలి -ఏఐవైఎఫ్




**కర్నూలు ప్రతినిధి మార్చి 06 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూల్ నగరంలో ముఖ్యంగా ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎదురుగా కొంతమంది ప్రవేట్ వ్యక్తులు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా చిన్నచిన్న గదులలో డయాగ్నొస్టిక్ సెంటర్లను ఏర్పాటు చేసుకొని ఎలాంటి అర్హతలు లేని అనుభవం లేని వారి చేత వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం మారుతున్నారని ఇలాంటి వాటిని సీజ్ చేసి వాటి నిర్వాహకులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డి ఏం %డ% హెచ్ ఓ) డాక్టర్ పి శాంతి కళ గారికి వినతి పత్రం ఇచ్చారు .ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్నలి లు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్స్ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని గతంలో అనేక సార్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన చర్యలు తీసుకోలేదని అధికారుల నిర్లక్ష్యమా లేదంటే ప్రవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్ల వారు ఇచ్చే కమిషన్ల కి అలవాటు పడినారో తెలియదు కానీ ఇప్పటికి అనేకమంది జిల్లా వైద్యశాఖ అధికారులు మారిన అనుమతులు లేని డయాగ్నొస్టిక్ సెంటర్స్ పైన ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారని వారు ప్రశ్నించారు అధికారుల నిర్లక్ష్యం డయాగ్నొస్టిక్ సెంటర్స్ యాజమాన్యాలకి వరంగా మారిందని ఇష్టానుసారంగా ఎలాంటి అర్హత లేనటువంటి వ్యక్తులతో వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలను హరించే విధంగా వ్యవహరిస్తున్నారని కొత్తగా వచ్చిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అయిన వీటి పైన దృష్టి సారించి ప్రభుత్వ అనుమతులు లేని డయాగ్నొస్టిక్ సెంటర్స్ వెంటనే సీజ్ చేసి వారి యాజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేసి ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తున్న యాజమాన్యాలకు గుణపాఠం చెప్పే విధంగా వైద్యాధికారుల చర్యలు ఉండాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగరనాయకులు అఖిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలి

**- సచివాలయాల్లో సమగ్ర సమాచారం ఉండాలి - నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు**





**కర్నూలు ప్రతినిధి మార్చి 06(రిపబ్లిక్ న్యూస్)** నగరంలో పీ4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్షిప్), వర్క్ ఫ్రం హోం సర్వేలను పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు సచివాలయాల సిబ్బందికి సూచించారు. గురువారం ఆయన 115 (రామలింగేశ్వర్ నగర్, 117(కప్పల్ నగర్), 120వ (అశోక్ నగర్-2) సచివాలయాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. హాజరు, సెలవు, మూవ్మెంట్ రిజిస్టర్లను పరిశీలించిన మేనేజర్, వాటి నమోదు సక్రమంగా లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. పనివేళల్లో సిబ్బంది ప్రజలకు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం పనికి రాదన్నారు. అనంతరం సర్వేలు చేపడుతున్న తీరు, పన్ను వసూళ్ల పురోగతిపై ఆరా తీశారు. సచివాలయ పరిధిలో గృహాలు, వాణిజ్య దుకాణాలు, పన్ను డిమాండ్ వంటి సమగ్ర సమాచారం అందుబాటులో ఉండాలని, వాటి ఆధారంగా సచివాలయ పరిధిలోని స్థితిగతులను అంచనా వేయవచ్చన్నారు. పేదరిక నిర్మూలనకు సంబంధించి 'పీ4', మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించుటకు సంబంధించి 'వర్క్ ఫ్రం హోం' సర్వేలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, వాటిని సచివాలయ సిబ్బంది పక్కా పకడ్బందీగా ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. సచివాలయ సిబ్బంది తమ పనితీరును మెరుగుపరచుకోవాలని హితవు పలికారు. మేనేజర్‌తో పాటు సూపరింటెండెంట్ రామక్రిష్ణ, రాఘవేంద్ర పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ కృషి వల్లే ఏపీకి ఆర్సిలర్ మిట్టల్ ఉక్కు పరిశ్రమ..: రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**..రూ.1,47,162 కోట్ల ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగావకాశాలు**



కర్నూలు ప్రతినిధి మార్చి 0 6 రిపబ్లిక్ న్యూస్ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజలందరికీ తెలియాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ కృషి వలనే రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలంలో.. పేరుగాంచిన ఆర్సిలర్ మిట్టల్ %డ% నిప్పాన్ స్టీల్ పరిశ్రమ రాబోతుందన్నారు. రూ.1,47,162 కోట్ల ప్రతిపాదిత పెట్టుబడితో (1వ దశలో రూ.61,780 కోట్లు, 2వ దశలో రూ.85,382 కోట్లు) ఈ పరిశ్రమ ఏర్పాటవుతుందని తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. 17.8 ఎంటిపిఏ సామర్థ్యంతో 2 దశలలో (మొదటి దశలో 7.3 ఎంటిపిఏ %డ% 2వ దశలో 10.5 ఎంటిపిఏ) ఏకీకృత ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేస్తారన్నారు.అప్పట్లో ఒడిశాలో పరిశ్రమ పెట్టాలన్న ఆలోచన వారికి ఉండిందన్నారు. 2018లో దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో మంత్రి నారా లోకేష్.. ఆదిత్య మిట్టల్‌ను కలిసి పరిశ్రమను ఏపీలో పెట్టాలన్న దానిపై చర్చించినట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. అయితే 2019లో ప్రభుత్వం మారడంతో ఏపీలో పరిశ్రమ పెట్టాలని ప్రభుత్వం కోరినా అది జరగలేదన్నారు. తీరా మళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వం రావడంతో ఒకే ఒక్క జూమ్ కాల్‌లో లోకేష్.. ఆదిత్య మిట్టల్‌తో మాట్లాడి ఏపీలో పరిశ్రమను పెట్టేలా ఒప్పించారని మంత్రి టి.జి భరత్ తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం, ఎన్డీయే ప్రభుత్వం ఉందన్న నమ్మకంతోనే పరిశ్రమ రాష్ట్రానికి వచ్చిందన్నారు. దేశంలోనే అతిపెద్ద ఉక్కు పరిశ్రమగా ఇది నిలిచిపోతుందన్నారు. ఇటీవల జరిగిన దావోస్ సదస్సులో కూడా ఏపీని బాగా ప్రమోట్ చేశామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌తో కలిసి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను పెట్టుబడిదారులకు వివరించినట్లు మంత్రి తెలిపారు.

# బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రాసద్

**తప్పిపోయిన బాలికను గంటలో వెతికి అప్పగించిన కర్నూలు మూడవ పట్టణ పోలీసులు.**

**పోలీసులకు కృతజ్ఞతలు తెల్పిన బాధితులు.**




**కర్నూలు ప్రతినిధి మార్చి 06 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు నాగి రెడ్డి రెవెన్యూ కాలనీ లో నివాసం వుండే శిరీష కూతురు " హిమ " 4 సంవత్సరాల పాప వారి ఇంటి వద్ద ఆడుకుంటు అలాగే బయటికి వెళ్ళింది అని ఎంత సేపటికి తిరిగి రాలేదు. వారు చుట్టూ పక్కల వెతికినా ఎక్కడ కనబడనందున వారు వారి పాప హిమ కనిపించడం లేదని కర్నూల్ 3 టౌన్ పోలీస్ వారికి సమాచారం ఇచ్చారు. వెంటనే కర్నూల్ టౌన్ డిఎస్పి జె. బాబు ప్రసాద్ గారి ఆద్వర్యంలో కర్నూల్ 3 టౌన్ ఇన్స్పెక్టర్ పి.శేషయ్య తన సిబ్బంది ని 03 బృందాలుగా పంపి SI మన్మధ్ విజయ్ ఒక బృందంగా , హెడ్ కానిస్టేబుల్స్ రంగా రావు, రాంబాబు, చెంచన్న గార్లు ఒక బృందంగా మరియు HC-హనుమంతు, PC-నాగేశ్వరరావ్ అను వారులు బృందాలుగా ఏర్పడ్డారు. కర్నూలు 3 వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పాప ఆచూకీ కోసం వెతుకుతుండగా నంద్యాల చెక్ పోస్టు కి దగ్గరలో ఉన్న గుడ్ షప్పర్ట్ స్కూల్ వద్ద పాప యొక్క ఆచూకీ కనుగొన్నారు.పాప యొక్క తల్లి శిరీష ను కర్నూలు టౌన్ డిఎస్పీ ఆఫీసు వద్దకు పిలిచి " హిమ " 04 సంవత్సరాల పాపను కర్నూల్ టౌన్ డిఎస్పి శ్రీ జె. బాబు ప్రసాద్ ఆమె తల్లికి పాప ( హిమ) ను అప్పగించినారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.

**మహిళలు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలి. -డిఆర్ఓ సి వెంకటనారాయణమ్మ.**










కర్నూలు ప్రతినిధి మార్చి 6 (రిపబ్లిక్ న్యూస్) సమాజంలోని మహిళలందరూ అన్ని రంగాల్లో రాణించాలని డిఆర్ఓ సి వెంకటనారాయణమ్మ పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించకుని కలెక్టరేట్ సునయన ఆడిటోరియం మైదానం లో "మానవతా" స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ఏపీ జెఎసి వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న మహిళా క్రీడలను జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకటనారాయణమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సమాజంలోని మహిళలందరూ అన్ని రంగాలలో రాణించాలని ఇప్పటికే మహిళలు ఉత్సాహంగా అన్ని రంగాలలో పనులు చేస్తూ వారి ప్రతిభను చూపుతున్నారన్నారు. మహిళలు మానసిక ఉల్లాసానికి ఉత్సాహానికి క్రీడల్లో పాల్గొని వారి ప్రతిభను కనపరచాలన్నారు. శనివారం ఘనంగా నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పునస్కరించుకొని కలెక్టర్ ఆవరణంలోని సునయన వెనుక భాగమున ఉన్న మైదానంలో "మానవతా" స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ఏపీ జెఎసి వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న క్రీడలలోకలెక్టరేట్ లోని వివిధ శాఖలలో విధులు నిర్వహించే దాదాపు 150 మంది మహిళలు టెన్నికాయిట్, మ్యూజికల్ చైర్, లెమన్ స్పూన్, షటిల్, త్రో బాల్, టగ్ ఆఫ్ ఫర్, షాట్ పుట్, షటిల్ తదితర క్రీడల్లో పాల్గొన్నారు ఈ క్రీడల్లో గెలుపొందిన వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున బహుమతులు ఇవ్వడం జరుగుతుందని డిఆర్ఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్వజన ప్రభుత్వ వైద్యశాల ఏవో సింధు సుబ్రహ్మణ్యం,"మానవతా" స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ యాని ప్రతాప్, ప్రెసిడెంట్ దీప, ఏపీ జెఎసి అమరావతి ఉమెన్ వింగ్ చైర్ పర్సన్ సహారాబాను, జనరల్ సెక్రెటరీ శ్రీమతి సి పద్మావతి, ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సరస్వతి,కలెక్టరేట్ లోని వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ దినోత్సవ వేడుకలు ఆరంభం




**కర్నూలు ప్రతినిధి మార్చి 06 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు స్థానిక రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ముగ్ధ %-% 2025 మహిళా దినోత్సవ వేడుకలు ఆరంభం ఈ ప్రారంభ వేడుకకు మాలవరపు బాలలత, డైరెక్టర్ సివిల్స్ ఐ ఏ ఎస్ అకాడమీ, ఫార్మర్ డిప్యూటీ డైరెక్టర్ మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్. ముఖ్య అతిథిగా విచ్చేశారు. బాలా లతా ప్రసంగంలో స్త్రీ సాధికారత కు పెద్దపీట వేశారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని మహిళలు గొప్ప ఆశయాలను నిర్ణయించుకోవాలని, ఆశయాల కోసం పగలు రాత్రి కష్టపడాలని అందుకుగాను విద్యార్థులు మీరు స్కిల్ ఎంహాన్స్మెంట్, కమ్యూనికేషన్స్ స్కిల్స్, న్యూ లాంగ్వేజెస్ మరియు కార్పొరేట్ స్కిల్స్ ను రోజువారి దినచర్యలో చేర్చుకోవాలని వాటిని రోజు సాధన చేయాలని, తద్వారా మీరు గొప్ప స్థాయిలో ఉండగలరని, ఇలా చేయడం ద్వారా మీకు ఆకాశమే హద్దని తెలియజేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాలను చేపట్టడం పట్ల బాలలత తన సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కాలేజీ యాజమాన్యాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఈ శ్రీనివాసమూర్తిని మరియు అధ్యాపకులను అభినందించారు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టాలని తద్వారా మహిళలకు చేయూత లాంటిదని తెలియజేశారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఈ. శ్రీనివాసమూర్తి మరియు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె.ఉషశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించబడినది.

# ఏటీఎం దొంగతనంకు పాల్పడిన 4 గురు నిందితులు అరెస్ట్

## -ఉత్తరాది రాష్ట్రాల్లో ఏటీఎం దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా.

కర్నూలు ప్రతినిధి మార్చి 06(రిపబ్లిక్ న్యూస్) ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటీఎం దొంగతనానికి ప్రయత్నం చేసిన నిందితులు.
ప్రధాన ముద్దాయిలైన షాహిద్ ఖాన్ పై 26 కేసులు , ఇమ్రాన్ ఖాన్ పై 15 కేసులు ఏటీఎం దొంగతనాల కేసులు నమోదు.
వీరికి బెయిల్ రాక ముందే కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకుంటాం.
ఈ కేసును ఛేధించిన పోలీసు అధికారులను , సిబ్బందిని అభినందించి, రివార్డులు అందజేసిన జిల్లా ఎస్పీ.
అరెస్టు అయిన ముద్దాయిల వివరాలు...
1) షాహీద్ ఖాన్, 38 సంవత్సరాలు, S/o సుజావుద్దీన్ రాయపురి, గ్రామం, నుహ్ తాలుకా, మేవాత్ జిల్లా, హర్యానా రాష్ట్రం.
2) ఇమ్రాన్ ఖాన్, 35 సంవత్సరాలు, S/o లేట్ సంషుద్దీన్, మమ్ములాక గ్రామం, హాతీ %PS%, పాల్వాల్ జిల్లా, హరియాణా రాష్ట్రం.
3 ) జంసాద్ ఖాన్, 43 సంవత్సరాలు, S/o రషీద్ రాయపురి గ్రామం, మేవాట్ జిల్లా, హరియాణా రాష్ట్రం.
4) షావ్కర్ ఖాన్ S/o జంసద్ ఖాన్ రాయపురి గ్రామం, మేవాట్ జిల్లా, హరియాణా రాష్ట్రం.
అరెస్టు అయిన నిందితుల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ వెల్లడించారు.
24.02.2025 వ తేదీన రాత్రి 1.00 గంటల సమయములో చిన్నటేకూర్ గ్రామములో N.H.44 సర్వీస్ రోడ్డు ప్రక్కన ఉన్న BANK OF BARODA ATM% సెంటర్ పై దొంగలు షటర్ ను ఒక టోయింగ్ వాహనముతో బలవంతముగా లాగి, లోపల ఉన్న ATM మిషన్ కు తాళ్ళు కట్టి




బయటకు లాక్కొని పోవడానికి ప్రయత్నిస్తుండగా గ్రామ యువకులు గమనించి పోలీసు వారికి సమాచారము అందించినారు. పోలీసు వారి సూచనల మేరకు యువకులు దొంగలను గమనిస్తూ ఉండడంతో వారు ATM మిషన్ రోడ్డు ప్రక్కన వదలి టోయింగ్ వాహనముతో అక్కడ నుండి పారిపోయినారు. కర్నూల్ టౌన్ DSP, రూరల్ CI ఉల్లిందకొండ మరియు ఓర్వకల్ SI\T %ATM% ను సందర్శించి, దొంగలు ప్రయాణించిన టోయింగ్ వాహనమును ఉల్లిందకొండ క్రాస్ రోడ్డు తర్వాత NH. 44 రోడ్డు పైన కనుగొనడం జరిగింది.
BANK OF BARODA BANK మేనేజర్ ఫిర్యాదు పైన ఉల్లిందకొండ పోలీస్ స్టేషన్ నందు Cr.No.23/2025 U/s 309 (5), 312 r/w 62 BNS% దోపిడి సెక్షన్ల క్రింద కేసు నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తు చేపట్టి శాస్త్రీయ ఉపకరణాల ద్వారా టోయింగ్ వాహనమును దొంగలు దొంగిలించినప్పుడు మరియు ATM ల దగ్గర CCTV పుటేజీలను ఇంకా నేరస్తుల యొక్క కదలికలను గుర్తించడం జరిగింది.
టోయింగ్ వాహనము పైన లభించిన ఆధారాలను కూడా పరిశీలించడం జరిగింది. వాటి ద్వారా నేరస్తులు కర్నూల్ నందు ఒక కంటైనర్ వాహనము ద్వారా ప్రయాణించి తిరిగి బెంగుళూరు వైపుగా ప్రయాణిస్తున్నట్లు నిర్ధారించుకొని ఆ వాహనము యొక్క కదలికలు, దాని యొక్క వివరములు శాస్త్రీయ పద్ధతుల ద్వారా కనుక్కోవడం జరిగింది. ఆ వాహనము కంపెనీ యజమాన్యం ద్వారా దాని అయిన జంషడ్ ఖాన్ డ్రైవర్ యొక్క వివరాలను సేకరించి, అతను వాడిన ఫోన్ నెంబర్ల ద్వారా అతనితో పాటు ఉన్న ఇతర ముగ్గురు వ్యక్తుల యొక్క వివరాలను సేకరించడం జరిగింది.
డ్రైవరుగా ఉన్న వ్యక్తి షావు ఖార్ ఖాన్ తండ్రి పేరు జంషెడ్ ఖాన్, షాహిద్ ఖాన్వీరందరిది హర్యానా రాష్ట్రం లోని నూహ్ మేవత్ జిల్లా లోని రాయిపురి గ్రామానికి చెందినవారుగా మరియు సున్నీ ఇమ్రాన్ ఖాన్ ది మమ్ములక గ్రామము, పాల్వాల్ జిల్లా, హరియాణ రాష్ట్రం అని గుర్తించడమైనది.
టోయింగ్ వాహనము పైన లభించిన ఆధారాల ద్వారా షాహిద్ ఖాన్ ముఖ్య నేరస్థుడిగా నిర్ధారించుకోవడం జరిగింది.
కర్నూల్ IV టౌన్ PS నందు టోయింగ్ వాహనము దొంగిలించిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.
ముద్దాయిల కోసం కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ గారి ఆధ్వర్యంలో, కర్నూల్ రూరల్ CI కర్నూల్ మూడవ పట్టణ CI, ఉల్లిందకొండ SI, ఓర్వకల్ SI లను నాలుగు బృందాలుగా నియమించి గాలింపు చర్యలను చేపట్టడం జరిగింది.
తదుపరి రాబడిన సమాచారం మేరకు రూరల్ CI చంద్రబాబు నాయుడు వారి సిబ్బందితో కలిసి పై తెలిపిన ముద్దాయిలను ఉదయం 6.30 గంటలకు పై కేసులలో చెట్లమల్లాపురం గ్రామము సమీపం లోని N.H.44 ప్రక్కన గల SAMRATHAL RAJASTHAN DHABA దగ్గర అరెస్ట్ చేయడమైనది. వారి వద్ద నుండి ఒక గ్యాస్ కట్టర్, చిన్న గ్యాస్ సిలిండర్, రెండు కత్తులు, తాళాలు తెరవడానికి ఉపయోగించిన దొంగ తాళాలు, మాస్క్ లు,గ్లౌజ్ లు, రెండు స్ప్రే టిన్నులు, కూలింగ్ అద్దాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. వారిని విచారించగా, వారు చిన్నటేకూరు BANK OF BARODA ATM దోపిడి కేసును, నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని AXIS BANK ATM లో 23.02.2025 తేదీ తెల్లవారుజామున దొంగతనానికి ప్రయత్నించగా అలారమ్



మొగడంతో పారిపోయినట్లు మరియు దోపిడి చేయడం కోసం టోయింగ్ వాహనమునుదొంగలించినామని ఒప్పుకున్నారు. తదుపరి విచారణలో వారు హరియాణ, పంజాబ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్,రాష్ట్రాలలో నేరాలు చేసినట్లుగా అంగీకరించినారు. షాహిద్ ఖాన్ 26 %ATM% దొంగతనాలు, ఇమ్రాన్ ఖాన్ 15 %ATM% దొంగతనాలు చేసినట్లు అంగీకరించినరు. మిగిలిన ఇద్దరు నేరస్థుల గురించి విచారణ జరుగుతుంది. అరెస్ట్ సమాచారం అన్నీ రాష్ట్రాలకు పంపించినాము. అలాగే ముద్దాయిలను కోర్టు ముందు హాజరు పెట్టినాము.
జిల్లాలో సంచలనం రేకెత్తించిన%ATM% మిషన్ల దోపిడి కేసులను సత్వరం ఛేదించిన కర్నూల్ సబ్ డివిజన్ ఎస్.పి, జె. బాబు ప్రసాద్ మరియు వారి సిబ్బందిని జిల్లా SP విక్రాంత్ పాటిల్ అభినందించినారు. అలాగే దర్యాప్తులో పాల్గొన్న కర్నూల్ రూరల్ CI చంద్రబాబు నాయుడు, కర్నూల్ మూడవ పట్టణ CI శేషయ్య, దేవనకొండ CI వంశీధర్,సైబర్ CI వేణుగోపాల్,సిబ్బంది, ఉల్లిందకొండ SIధనుంజయ, ఓర్వకల్ %SI% సునిల్ మరియు వారి సిబ్బంది అందరికీ జిల్లా SP నగదు రివార్డులు అందజేశారు.

## ప్రజలకు మంచి సేవలందించి పోలీసు గౌరవం పెంపొందించాలి....

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు ప్రతినిధి మార్చి 06(రిపబ్లిక్ న్యూస్)**



ఇటీవల అనంతపురం జిల్లాలో శిక్షణ పూర్తి చేసుకున్న ప్రొబేషనరీ ఎస్సైలలలో 8 మందిని కర్నూలు జిల్లాకు కేటాయించారు. శిక్షణ పూర్తి పూర్తి చేసుకున్న ప్రొబేషనరీ ఎస్సైలు కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మర్యాదపూర్వకంగా కలిశారుప్రొబేషనరీ ఎస్సైలకు అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా సేవలు అందించి పోలీస్ శాఖ పేరుప్రతిష్టలను ఇనుమడింప చేయాలని సూచించారు.ఇందులో 8 మంది సివిల్ ఎస్సైలలో 7 మంది పురుషులు, ఒక మహిళ ఉన్నారు. ప్రొబేషనరీ ఎస్సైలను గ్రేహౌండ్స్ మరియు బెటాలియన్, సమస్యాత్మక ప్రాంతాలలో కొన్ని నెలలపాటు విధులకు కేటాయించనున్నారు.

## అంబేద్కర్ గురుకుల డిసివో పై చర్యలు తీసుకోవాలని మంత్రి కి పిర్యాదు

కర్నూలు ప్రతినిధి మార్చి 06 (రిపబ్లిక్ న్యూస్)



ఉమ్మడి కర్నూలు జిల్లా అంబేద్కర్ గురుకుల డి సి వో పై చర్యలు తీసుకోవాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జే ఏ సి నేతలు గురువారం సచివాలయం లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల విరాంజనేయస్వామి ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, బి సి విద్యార్థి యువజన సంఘాల జె ఏ సి రాష్ట్ర అధ్యక్షులు సూర్యప్రకాష్ లు మాట్లాడుతూ లక్ష్మపురం అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల టీచర్ సావిత్రి మృతి కి కారకురాలైన ప్రిన్సిపాల్ పై పూర్తి స్థాయిలో విచారణ జరపకుండా ఎటువంటి చర్యలు తీసు కోకుండా డి సి వో ప్రిన్సిపాల్ కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు.ప్రభుత్వం టీచర్ మృతి కి కారకురాలైన ప్రిన్సిపాల్ పై మరియు బాధితులకు అన్యాయం చేసే విధంగా చేస్తున్న డి సి వో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## ఇంటి, నీటి పన్నులను సకాలంలో చెల్లించాలి

### - నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

### - సెలవు దినాల్లో సైతం పన్ను వసూలు కేంద్రాలు తెరిచే ఉంటాయి

కర్నూలు ప్రతినిధి మార్చి 0 6 (రిపబ్లిక్ న్యూస్)



నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఇంటి, నీటి పన్నులను సకాలంలో చెల్లించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు గురువారం ఒక ప్రకటనలో ప్రజలను కోరారు. నగరపాలక కార్యాలయంలో మార్చి 31వ తేదీ వరకు సెలవు దినాలైన రెండో శనివారం, ఆదివారం రోజుల్లో సైతం పన్ను వసూలు కేంద్రాలు తెరిచే ఉంటాయని, అదే విధంగా ప్రతి రోజు అదనంగా గంటపాటు (సాయంత్రం 6 గంటల వరకు) తెరిచే ఉంటాయని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సకాలంలో పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కమిషనర్ కోరారు.

## హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల అసమానత లను రూపుమాపాలి






### - జడ్జి లీలా వెంకట శేషాద్రి

కర్నూలు ప్రతినిధి మార్చి 06 (రిపబ్లిక్ న్యూస్) హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వ్యక్తులు సమాజంలో ఇతర వ్యక్తుల లాగానే అన్ని హక్కులు కలిగి ఉంటారని జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ జడ్జి శ్రీ లీలా వెంకట శేషాద్రి తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ లోని జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల సమాజంలో ఉన్న వివక్షను రూపుమాపేందుకు ఉద్దేశించిన సహపంక్తి అల్పాహార విందు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించిందని, ఏ కారణం చేతనైనా ఎవరినైనా వివక్ష కు గురి చేయటం చట్ట రీత్యా నేరమని తెలిపారు. బాధితులు ఎవరైనా న్యాయ సహాయం కొరకు జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థను సంప్రదించ వచ్చునని, వారికి అవసరమైన న్యాయ సహాయం ఉచితంగా అంద చేసేందుకు న్యాయ సేవ సాధికార సంస్థ ఉందని తెలిపారు. అలాగే హెచ్ఐవి తో జీవిస్తున్న వ్యక్తులెవరైనా ఏదైనా న్యాయ పరమైన సహాయం కొరకు నేస్తం పాజిటివ్ నెట్వర్క్ వారి ద్వారా న్యాయ సేవ సాధికార సంస్థను సంప్రదించవచ్చుని తెలియచేసారు. హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న వ్యక్తులకు దాతల సహకారంతో న్యూట్రిషన్ కిట్లను జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డా. భాస్కర్ తో కలసి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డా. భాస్కర్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి. కేవలం లైంగిక సంపర్కం, హెచ్.ఐ.వి. ఉన్న తల్లి నుండి బిడ్డకు, రక్త మార్పిడి, కలుషిత సూదులు సిరంజీల ద్వారా మాత్రమే ఒకరి నుండి మరొకరికి సంక్రమిస్తుందని, కలసి ఉండటం, పనిచేయటం, భోజనం చేయటం వంటి చర్యల వల్ల రాదని, అందువల్ల హెచ్.ఐ.వి తో జీవిస్తున్న వ్యక్తులను వివక్ష కు గురి చేయరాదని తెలిపారు. సమాజంలో ఉన్న వివక్ష వల్ల వారు ఏ.ఆర్. టి. కేంద్రానికి వచ్చి మందులు తీసుకోవటానికి కూడా ఇబ్బందులుఎదుర్కొంటున్నారని, ఈ పరిస్థితిలో మార్పు రావాలని తెలిపారు. అంతకు ముందు జిల్లాలోని, వైద్య, ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ, సోషల్ వెల్ఫేర్ శాఖ అధికారులు, హెచ్.ఐ.వి తో జీవిస్తున్న వ్యక్తులతో కలసి అల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యూక్లియస్ వైద్యాధికారి డా. మల్లిఖార్జున రెడ్డి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం, %ఐఎ% వార్డ్ వైద్యాధికారి డా. లీనా రెడ్డి, రిటైర్డు వైద్యాధికారి డా. సుబ్బారాయుడు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కృష్ణారెడ్డి, జీవన్, నేస్తం పాజిటివ్ నెట్వర్క్ ప్రెసిడెంట్ సుధారాణి, పాజిటివ్ నెట్వర్క్ సిబ్బంది, %ఎఎా, రాష్ట్రుతీవ ×అఎఋ, ˉ=+%, చైల్డ్ ఫండ్ ఇండియా, %బా=జుణ% సంస్థల సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలనుఅమలు చేయాలి - ఐద్వా

**కర్నూలు ప్రతినిధి మార్చి 0 6 రిపబ్లిక్ న్యూస్**



కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 43 వ వార్డు ఇందిరా గాంధీ నగర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఐద్వా వార్డు కార్యదర్శి ఎం .కుమారి అధ్యక్షతన మహిళా దినోత్సవ సభ జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన ఐద్వా జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు కే. అరుణ.యన్. అలివేలమ్మ గార్లు మాట్లాడుతూ జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే విధంగా, చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించే విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని అన్నారు మహిళా సాధికారిక గురించి గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఉన్న చట్టాలను చిత్తశుద్ధితో అమలు చేసే విషయంలో మహిళలకు రక్షణ కల్పించే విషయంలో తగిన శ్రద్ధ లేదని విమర్శించారు ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల పేరుతో మహిళల ఓట్లతో అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు తల్లికి వందనం, ఉచిత బస్సు, 18 సంవత్సరాల నిడిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదని అన్నారు ఇప్పటికైనా మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని ప్రజలపై వేస్తున్న ధరల బారాలను కరెంటు చార్జీలు స్మార్ట్ మీటర్ల భారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని విచ్చలవిడి మధ్యాన్ని అరికట్టాలని మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా సంఘం జిల్లా నాయకురాలు పిస్.సుజాత. జె.కిరణ్ మయి, మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలపై అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా మహిళల పక్షాన నిలబడి రాజి లేని పోరాటాన్ని చేస్తుందని మహిళా సంఘం చేస్తున్న పోరాటాలకు ప్రతి మహిళ తోడ్పాటు అందించాలని అన్నారు. ఐద్వా వార్డు నాయకురాలు యన్.సావిత్రమ్మ, పి. పర్వీన్. పి. నోమేశ్వరి బి. జమున. పద్మ . ఝాన్సీ.సుబ్బమ్మ,తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచములోనే నిత్య పూజలు అందుకుంటున్న 2 వ దేవాలయం

# శ్రీ జగజ్జననీ నంద్యాల దేవాలయం

## భక్తి శ్రద్దలతో శ్రీ జగజ్జననీ ప్రతిష్ఠా షోడశ వార్షికోత్సవ పూజలు ప్రారంభం.

నంద్యాల మార్చి 6 (రిపబ్లిక్ న్యూస్) : స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర ఫాల్గుణ శు? సప్తమి గురువారం 06-03-2025 వ తేది నుండి శు? ఏకాదశీ సోమవారం 10-03-2025వ తేది వరకు పాంచాహ్నికదీక్షతో నంద్యాల పట్టణంలో కొలువు చేసియున్న "శ్రీశ్రీశ్రీ జగజ్జననీ దేవి" ప్రతిష్ఠా షోడశ వార్షికోత్సవం పూజలు కన్నుల విందుగా జరుగనున్నాయి..

జగద్గురు శ్రీశ్రీశ్రీ హంపి విద్యారణ్య మహాసంస్థానం మైసూరు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి దత్తపీఠ ఆస్థాన సిద్ధాంతి కీ.శే. బ్ర?వే. తెలకపల్లి వేంకట వేంకటరమణ శర్మ (పెసరవాయి సిద్ధాంతి) గారి ఆశీస్సులతో కందిమల్లయపల్లె శ్రీ ఈశ్వరీదేవి ఆలయ ప్రధాన ఆధ్వర్యులు శ్రీ ముత్తులూరు ఆంజనేయశర్మ, (మార్కాపురం) గారి శిష్యుడు శ్రీదత్తాత్రేయశర్మ ఆధ్వర్యములో జరుగుతున్నాయి.

06-03-2025 వ తేది గురువారం ఉదయం 8-00 గం? నుండి గణపతి పూజ, పుణ్యాహవాచనము, శాలాప్రవేశము ఋత్విగ్వరణములు మంటప పూజాదికము, కలశ స్థాపన, అమ్మవారికి అభిషేకము, మహామంగళహారతి. భక్తాదులందరూ చిన్న కలశం (కొత్త చెంబుతో) మంచి నీరు ఉదయం 6-00గం?ల నుండే తీసుకొని అమ్మవారి సన్నిధికి రావలయును. 100 గ్రాములు మంచి పసుపు, కుంకుమ (గోపురంమార్కుకలది) తెచ్చేది.

**సాయంత్రం: అగ్ని ప్రతిష్ఠాపన దీక్షా హెూమము- ప్రదోష పూజ.**

07-03-2025 వ తేది శుక్రవారం ఉదయం ప్రభాతపూజ శ్రీ జగజ్జననీఅమ్మవారికి సహస్ర కలశ క్షీరాభిషేకం మహామంగళహారతి. భక్తాదులు ఉదయం 6-00 గం?ల నుండే తమతమ ఇళ్లవద్ద నుండే ఆవుపాలు కలశాలలో తీసుకొని నేరుగా అమ్మవారి ఆలయానికి రావలయును.

సాయంత్రం: ప్రదోష పూజ మంగళహారతి మరియు భక్తాదులు అన్నిరకముల పండ్లతో దండలు కట్టుకుని ఆలయానికి తీసుకొని రావలయును.

08-03-2025 వ తేది శనివారం ఉదయం ప్రభాత పూజ సహస్రనామ కుంకుమార్చన మహామంగళహారతి. భక్తాదులు ఉదయం 6-00 గం? నుండి అన్నిరకముల పండ్లతో దండలు కట్టుకుని ఆలయానికి తీసుకొని రావలయును.

**సాయంత్రం: ప్రదోష పూజ మంగళహారతి.**

భక్తాదులు సాయంత్రం నుండి అన్నిరకముల కూరగాయలను దండలుగా కట్టి తీసుకొనిరావలయును.

09-03-2025 వ తేది ఆదివారం ఉదయం ప్రభాత పూజ నవావరణ పూజా విధితో శ్రీచక్రార్చన- మహామంగళహారతి ఉదయం 6-00గం.ఎ నుండి భక్తాదులుఅన్నిరకములకూరగాయలను దండలుగా కట్టి తీసుకొనిరావలయును.



భక్తాదులు సాయంత్రం 4-00 గం.ఎ నుండి అన్నిరకముల పూలదండలు శ్రీ అమ్మవారికి తీసుకొనిరావలయును.

**సాయంత్రం: ప్రదోష పూజ మంగళ హారతి**

10-03-2025 వ తేది సోమవారం ఉదయం ప్రభాత పూజ, చండీహననము- బలిప్రదానము, పూర్ణాహుతి, భక్తాదులు ఉ? 6-00 గం?ల నుండి అన్ని రకముల పూలదండలు శ్రీ అమ్మవారికీ తీసుకొనిరావలయును.

గండాదీపము: ఈ వార్షికోత్సవ దినములలో ఎవరికి వసతి అయిన రోజు వారు తమ తమ ఇండ్ల వద్ద నుండి శ్రీ అమ్మవారి సన్నిధికి గండాదీపము తీసుకొని రావలెను. మంచి కుంకుమ 100 గ్రా?ల ప్యాకెట్ పసుపు 50గ్రా?ల ప్యాకెట్ తీసుకొనిరావలెను.

**విన్నపము:** స్త్రీ మూర్తులు సాంప్రదాయ దుస్తులతో, జడ పూర్తిగా చివరి కొసలవరకు అల్లుకుని మడిచి బ్యాండు వేసుకొని, నుదుట కుంకుమ బొట్టు లేదా తిలకం ధరించి (స్టిక్కర్లు అనుమతించబడవు) రెండు చేతులకు లక్ష్మీ ప్రదముగా మట్టి గాజులు కూడా ధరించి ఆలయంలో ప్రవేశించడం మన హిందూ ధర్మ సాంప్రదాయం. (లెగ్గిన్స్, జీన్స్, స్లీవ్స్, స్కర్ట్స్, మిడ్డీస్, నైటీలు, లాంగ్ ఫ్రాక్ మొ? దుస్తులు నిషేధం) పురుషులు సాంప్రదాయ దుస్తులతో కుంకుమ బొట్టు ధరించి పంచ, టవలు, ప్యాంటు, పట్టు, కుర్తా, పైజామాలతో ఆలయ ప్రవేశం చేయవలెను. (నిక్కర్లు, బనియన్లు, షార్ట్స్ నైట్ ప్యాంటు, నైట్ షర్ట్, జీన్స్ అనుమతించబడవు.) అంతరాలయములో 07-03-2025 : 08-03-2025అన్నిరకముల పండ్లను దండలుగా కట్టి తీసుకొనిరావచ్చును.

08-03-2025, 09-03-2025 అన్నిరకముల కూరగాయలను దండలుగా కట్టి తీసుకొనిరావచ్చును. 09-03-2025 సాయంత్రం నుండి 10-03-2025 సాయంత్రం వరకు అన్నిరకముల పూల దండలను తీసుకొనిరావచ్చును. విశ్వంలో సర్వజనుల ఆరోగ్య యోగ క్షేమాలు ముఖ్యమే. అలా ఆనందంగా వుండటం కోసం అన్ని ప్రార్థనాలయాల్లో జప, తప, హెూమ, అభిషేక, అర్చనలు, ధర్మధార్మిక పూజలు జరిగేలామేధావులు, సాధుసంతులు, రాజులు, అధికారులు, పెద్దలు తగిన జాగ్రత్తలో సాగేలా చర్యలు తీసుకోవాలన్నదే ధర్మ స్థాపన అని శ్రీ జగజ్జనని ఆలయ నిర్వాహకులు, నంద్యాల శ్రీ దుర్గా ఫ్రెండ్స్ యూనిట్ ప్రతినిధులు వివరించారు.

## నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ సీ.ఐ కుమారుడి వివాహ కార్యక్రమంలో ఎం.పి నాగరాజు





కర్నూలు ప్రతినిధి మార్చి 06(రిపబ్లిక్ న్యూస్)

కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ సీ.ఐ మధుసుధన్ గౌడ్ కుమారుడి వివాహ కార్యక్రమానికి ఎం.పి బస్తిపాటి నాగరాజు హాజరయ్యారు... నగరంలో ని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు... ఈ సంధర్భంగా ఎం.పి నాగరాజుకు సీ.ఐ మధుసూదన్ గౌడ్ దంపతులు కృత్షతలు తెలిపారు...

## ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ లతో రివ్యూ మీటింగ్

కర్నూలు ప్రతినిధి మార్చి 06(రిపబ్లిక్ న్యూస్)



కర్నూలు జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పి శ్రీదేవి జిల్లాలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లతో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు ఇందులో నాటుసారాయి సమూలంగా నిర్మూలించడానికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన నవోదయం 2.0 ను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు ఇప్పటివరకు ఎన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు, పాత నేరస్తులను ఎంతమంది బైండోవర్లు చేశారు, ఎన్ని గ్రామాల్లో గ్రామస్థాయి కమిటీలు నిర్వహించారు అని రివ్యూ చేశారు అదేవిధంగా పొరుగు రాష్ట్రాల మద్యంను ప్రత్యేకంగా కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల సుంకం చెల్లించని మద్యం ను అరికట్టాలి అని తెలిపారు .ఈ రివ్యూ లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శ రావిపాటి హనుమంతరావు కర్నూలు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి మచ్చ సుధీర్ బాబు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ , డి రామకృష్ణారెడ్డి ట్రైనీ %ూజుూ% శ్రీ హర్ష యశస్కర్ మరియు కర్నూలు జిల్లా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు అందరూ పాల్గొన్నారు.

## మహిళ దినోత్సవ సందర్భంగా మహిళ ఉద్యోగుల సందడి




కర్నూలు ప్రతినిధి మార్చి 06 రిపబ్లిక్ న్యూస్:మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులు కర్నూలులో సందడి చేశారు. జిల్లా కలెక్టర్ రంజీత్ బాష మహిళా ఉద్యోగులందరికీ రెండు రోజులు సెలవు ప్రకటించారు. దీంతో మనవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఆటల పోటీలు నిర్వహించారు. రెండు రోజుల పాటు సరదాగా గడిపేందుకు అవకాశం కల్పించిన కలెక్టర్ కు వారు ధన్యవాదాలు తెలిపారు.సింధూ సుబ్రహ్మణ్యం. డిప్యూటీ కలెక్టర్. కర్నూలు.

## ఐఎంఏ అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాలు

- 8వ తేదీ రామకృష్ణ పి.జీ. కళాశాలలో పురస్కార ప్రధానం

పురస్కార గ్రహీతలు: రజియా సుల్తానా, డాక్టర్ శ్రీదేవి,విజయ కుమారి, రత్న లక్ష్మి, వెంకటేశ్వరి.











**నంద్యాల ఫిబ్రవరి 6( రిపబ్లిక్ న్యూస్)**

ఈనెల 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకున్న మహిళలను పురస్కారాలతో సత్కరిస్తున్నది. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రజియా సుల్తానా, నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి, రామకృష్ణ విద్యా సంస్థల డైరెక్టర్ విజయ కుమారి, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రముఖ కవయత్రి రత్న లక్ష్మి,సంఘమిత్ర సేవా సంస్థ ద్వారా సేవలందిస్తున్న వెంకటేశ్వరి ఈ పురస్కారాల కోసం ఐఎంఏ పురస్కార కమిటీ ఆహ్వానించడం జరిగిందని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ,ఐఎంఏ నంద్యాల అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన రావు,కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన ప్రకటించారు.

" కార్యాచరణ వేగవంతం " ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ నినాదం. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా లేదా మరింత ఉన్నతంగా చేరుకోవడానికి కార్యాచరణ వేగవంతం చేయడం ఈ సంవత్సర లక్ష్యం. ఆ దిశలో అందరూ కలిసి కృషి చేయాలని కోరారు.

## ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,

# ఉద్యోగ భద్రత కల్పించాలి

**ఆశాలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి.**

**కర్నూలు డిఎంహెచ్ఓ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప డిమాండ్.**

కర్నూలు ప్రతినిధి మార్చి0 6 (రిపబ్లిక్ న్యూస్)

కర్నూలు ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. మునెప్ప, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.దస్తగిరమ్మ,జిల్లా కార్యదర్శి డి.రమీజాబి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి. రాధ లు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా గురువారం కర్నూలు డిఎంహెచ్ఓ కార్యాలయం ముందు ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎం.నరసరావు అధ్యక్షతన భారీ ధర్నా నిర్వహించారు. .ఆశా వర్కర్స్ ను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మనెంట్ చేయాలన్నారు. అంతవరకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. మెడికల్ ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సదుపాయాలు ఆశా వర్కర్లకు కల్పించాలన్నారు. 8 గంటల పని విధానం అమలు చేయాలన్నారు. సాధారణ సెలవులు, వేతనంతో కూడిన మెటర్నటీ సెలవులు ఇవ్వాలన్నారు. ఆశాలకు రికార్డులు, నాణ్యమైన యూనిఫామ్ సరఫరా చేయాలన్నారు. గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాలన్నారు. డిఎం అండ్ హెచ్ఓ సంతకంతో కూడిన గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. యాప్ లలో సమాచారాన్ని అప్లోడ్ చేయడానికి కనీసం 5జి ఫోన్లు ఇవ్వాలన్నారు. ఖాళీగా ఉన్న ఆశా పోస్టులను భర్తీ చేసి పని భారం తగ్గించాలన్నారు. ఏ.ఎన్.ఎం,జి.ఎన్.ఎమ్ పూర్తిచేసిన ఆశా కార్యకర్తలకు ఉద్యోగ సర్వీసును అప్రెంటిస్ గా పరిగణించి ఏఎన్ఎం గా




పదోన్నతి కల్పించాలన్నారు. రిటైర్మెంట్ వయసు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు, నెలకు పెన్షన్ 10 వేలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. ఆశా కార్యకర్త డ్యూటీలో మరణిస్తే ఎక్స్గ్రేషియా 5 లక్షలు చెల్లించాలన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, మరణించిన ఆశాల దహన సంస్కారాలు ఖర్చులకు గాను 20 వేలు ఇవ్వాలన్నారు. ఆశాలకు ప్రమాద బీమా 10 లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ ఉచితంగా ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న లెప్రసీ, టీబి, కరోనా అలవెన్స్ బకాయిలు ఇవ్వాలన్నారు. ఆశా కార్యకర్తలకు సంబంధం లేని పనులు చేయించరాదని వారు డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలపై రాజకీయ నాయకులు వేధింపులు ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారం చేయని పక్షంలో భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్,ఏఐటీయూసీ జిల్లా నాయకులు కృష్ణమూర్తి, బతకన్న, ఆశ యూనియన్ నాయకులు తులసమ్మ, నాగలక్ష్మి, రాధిక,రాధ,అరుణ, సువర్ణ, నాగలక్ష్మి, హైమావతి, సుజాత, కృష్ణవేణి, విజయలక్ష్మి, రాజమ్మ, కాంతమ్మ, జైనబీ, లక్ష్మీ ప్రసన్న, అనసూయ, సరోజ, అరుణ, జ్యోతి,మీనా, వరలక్ష్మీ,రామక్క,శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ జి ఈ ఏ ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు





కర్నూలు, ప్రతినిధి మార్చి 06(రిపబ్లిక్ న్యూస్): మహిళలకు ఉద్యోగ బాధ్యతలతో పాటు ఆటవిడుపులు కూడా అవసరమే అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేష తోన్ అండ్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని బుధవారం ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆటల పోటీలను ఆమె ప్రారంభించడం జరిగింది. ఈ ఆటల పోటీల్లో ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఉద్యోగులు మెడికల్ కాలేజీ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.. వీరికి వివిధ అంశాల్లో పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ అనిల్ కుమార్ రెడ్డి, నర్సింగ్ సూపరిండెంట్ గ్రేడ్ వన్ సావిత్రిబాయి, ఏపీజీఏ జిల్లా అధ్యక్షులు బంగి శ్రీధర్, సెక్రటరీ సురేష్ రెడ్డి ట్రెజరర్ పవన్, సూపర్డెంట్ సునీత, ట్యూటర్ నారాయణమ్మ, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, మురళీధర్ నాయుడు, చిన్ని కృష్ణ, హసన్, ఆంజనేయులు, నాయక్, జయమ్మ ,మెహబూబీ జానకి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాధికారి ఆదేశాలను పాటించని ఇచ్చోడ ప్రధానోపాధ్యాయుడు

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 06 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-** అదిలాబాద్ జిల్లా విద్యాధికారి ఆదేశాలను పాటించని ప్రదాన ఉపాధ్యాయుడి సంఘటన ఒకటి వెలుగు లోకి వచ్చింది .వివరాలు ఇలా ఉన్నాయి ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో గల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు సంవత్సరాలుగా విరిగిపోయిన బెంచీలు మూలన పడి ఉన్నాయి .రెండు సంవత్సర క్రితం ఈ బడికి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పర్నిచర్స్ పంపిణీ చేసింది. కొత్త పత్నిచర్స్ రావడంతో పాత ఫర్నిచర్ ఒక గదిలో వృధాగా పడేసి ఉన్నాయి. గతంలో ఈ వృధా పడి ఉన్న కొన్ని బేచీలను అప్పట్లో ఇతర పాఠశాలకు ఇచ్చారు..ఇంకా పెద్ద ఎత్తున బెంచీలు పడి ఉండడంతో ఇచ్చోడ మండలంలోని కోక స్ మన్నూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బెంచీలు లేకపోవడం వల్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఇచ్చోడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కలిసి వృధాగా ఉన్న బేచిలు



PROCEEDINGS OF THE DEPUTY EDUCATIONAL OFFICER(FAC), ADILABAD.
Present: T.Pranitha.B.A.B.Ed

Proc.No: A1/Dual Desks/2025 Date: 21.02.2025

Sub:- Estt-Edn-DyEO-Adilabad- Unused & Repairable Dual Desks (25) to ZPSS Kokasmannur, Mdl. Echoda, Dist. Adilabad from ZPSS Echoda-Orders-Issued.

Ref:- 1.Application received by the Head Master, ZPSS Kokasmannur, Mdl. Echoda, Dist. Adilabad.

oOo

ORDER:

In the reference 1st cited above, The Head Master ZPSS Kokasmannur Mdl. Echoda, Dist. Adilabad has submitted the representation for required Dual Desks in my School so he as no dual desks for students in ZPSS Kokasmannur requested to arrange Dual Desks (25) from available Schools in Echoda Mandal.

In this regard, The Head Master ZPSS Echoda, Mdl. Echoda, Dist. Adilabad is requested to give Old repairable Dual Desks (25) to ZPSS Kokasmannur for smooth functioning of School and take acknowledgement form Head Master ZPSS Kokasmannur same copy submitted to our office without fail.

Deputy Educational Officer

To
The Head Master ZHSS Echoda, Mdl. Echoda, Dist. Adilabad
Copy to the Head Master ZPSS Kokasmannur, Mdl. Echoda, Dist. Adilabad
Copy submitted to the District Educational Officer, Adilabad for kind information.

ఇవ్వాల్సిందిగా కోరారు. జిల్లా విద్యాధికారి ఆదేశాలు ఉంటేనే బెంచ్ లు ఇస్తామని చెప్పడంతో గ్రామస్తులు, ఉపాధ్యాయులు వేరు వేరు గా జిల్లా విద్య అధికారి కి వినతి పత్రాలు ఇచ్చారు.ఇవ్వలేనని దీంతో కోకస్ మాన్నూర్ హై స్కూల్ కు 25 బేచీలు ఇవ్వాలని జిల్లా విద్యాధికారి గత నెల ఫిబ్రవరి 21 వ తేదీన ఆర్డర్ ఇచ్చారు.ప్రోసిడింగ్ నంబరు A1/Dual Desks/2025 జి.ఓ ఇచ్చారు. జిల్లా విద్యాధికారి ఉత్తర్వులు తీసుకొని ఇచ్చోడ ప్రదనోపద్యుడుని కలువగా, జిల్లా విద్యాధికారి ఉత్తర్వులు ఇచ్చినా, నేను బేచిలు ఇవ్వనని, ఎవ్వరికైనా చెప్పుకోండి అన్నారని గ్రామ ప్రజలు తెలిపారు.

ఇచ్చోడ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కు దుకాణాల సముదాయం వల్ల లక్షలాది రూపాయల ఆదాయం వస్తున్నా, వృద్ధగా ఉన్నా బెంచీలు ఇవ్వాలని జిల్లా విద్యాధికారి ఆదేశాలను బేఖాతరు చేసినా, ఇచ్చోడ ప్రధానోపాధ్యాయుడు పై తగ్గు చర్యలు తీసుకోవాలని కోకస్ మన్నూర్ గ్రామ మాజీ సర్పంచ్ లు మోతీరాం, రవీందర్, గ్రామ ప్రజలు కోరారు.

# కొనసాగుతున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

**నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహణ**

**పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, బాధ్యతలు తదితర అంశాలను**

**విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుంది**

**పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాలు, సాంకేతిక ఉపకరణాల గురించి విద్యార్థులకు వివరించిన అధికారులు**

**మహిళలు, చిన్నారుల రక్షణ, వారి భద్రతే మా ప్రధాన ధ్యేయం**

నంద్యాల క్రైం, మార్చి 6, (రిపబ్లిక్ న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూల్ రేంజ్ డిఐజి కోయ.ప్రవీణ్, నంద్యాల జిల్లా ఇన్చార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు సూచనలతో నంద్యాల జిల్లా మహిళా పోలీసు స్టేషన్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.

**ప్రదర్శనలో ఉంచిన ఆయుధాలు**

ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాలో పోలీసులు వాడే 410 డీపీ మస్కట్, 7.62ఎంఎం బోల్ట్ యాక్షన్ రైఫెల్,7.62 ఎంఎం ఎస్ఎల్ఆర్, 7.62 ఎంఎం ఏకే



47 రైఫెల్ 9 ఎం ఎం కార్బన్ ,9 ఎం ఎం పిస్టల్ వై.ఎల్. పిస్టల్ 16 ఎంఎం పిపిటి,ఫెడరల్ గ్యాస్ గన్, టియర్ స్మోక్ గ్రనేడ్స్ ,టియర్ స్మోక్ షెల్ , 303 రఫీల్, 380 రివాల్వర్,ఫైబర్ లాఠీ ,హెల్మెట్ స్టోన్ గార్డ్,బాడీ ప్రొటెక్టోర్,పోలీసు వయర్ లెస్ కమ్యూనికేషన్, హాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టోర్ ,డీప్ సర్చ్ మెటల్ డిటెక్టోర్ డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టోర్ మొదలగు పరికరాలు అవి పనిచేయు విధానం గురించి పోలీసు అదికారులు విద్యార్థులకు వివరించారు. ఈ ఓపెన్ హౌస్ ను సందర్శించిన ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలకు నిరంతరం పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, పరికరాలు, బాధ్యతలు, శాంతిభద్రతల నిర్వహణ తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుందని, జిల్లా పోలీసు కార్యాలయంలోని కమ్యూనికేషన్ కార్యాలయం, పోలీస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం , డి.ఎస్.ఐ. ఆర్.బి, సైబర్ క్రైమ్,పాస్పోర్ట్ మొదలగు కార్యాలయాల పనితీరు వారి రికార్డులు ఉపయోగించే పరికరాల గురించి వివరించగా విద్యార్థినిలు శ్రద్ధగా వింటూ



ఉత్సాహంగా పాల్గొన్నారు. సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సబ్ ఇన్స్పెక్టర్ రామాంజనేయ రెడ్డి గారు స్వీయ రక్షణ నైపుణ్యాలు, దృఢంగా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని, అదేవిధంగా సైబర్ భద్రత నియమాలు గురించి ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నామని,స్మార్ట్ మొబైల్స్ ఎక్కువగా వాడవద్దని, మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటం వలన సైబర్ క్రైమ్ లాంటి నేరాలు, జరగడానికి అవకాశం ఉందని, అనాథరైస్డ్ యాప్స్, మొబైల్స్ లో వచ్చే లింకులు సెలెక్ట్ చేయవద్దని అవగాహన కల్పించారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం,సహకారాలు ఉంటాయని పోలీస్ అధికారులు తెలియజేశారు. మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 , నంద్యాల పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 9154878120 మరియు ల్యాండ్ నెంబరు 08514 225097 నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.

# రాష్ట్రాలకు వాటా తగ్గించకండి

## : కేంద్రానికి కొత్తూరు సత్యం సూచన



కర్నూలు ప్రతినిధి మార్చి 6 (రిపబ్లిక్ న్యూస్) కేంద్రం నుండి రాష్ట్రాలకు పన్నుల ద్వారా వచ్చే వాటా తగ్గించకూడదని రాయలసీమ రాష్ట్ర ఉద్యమ నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్తా కేంద్రాన్ని కోరారు . గురువారం ఆయనను కలిసిన పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్రం నుండి ఆయా రాష్ట్రాలకు పన్నుల ద్వారా 41% వాటా వస్తుందని అయితే కేంద్రం ఒక శాతం వాటా తగ్గించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని ప్రచారం జరుగుతుందని ఆ విధానాలకు స్వస్తి పలకాలని ఆయన కోరారు. ఒక శాతం తగ్గిస్తే కేంద్రానికి 35 వేల కోట్ల రూపాయలు ఆదాయం మిగులుతుందని ఆయా రాష్ట్రాలకు దక్కే కేంద్ర పన్నులలో వాటా సొమ్ము కనినీయంగా తగ్గిపోతుందని దీని ప్రభావం వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని ఆయన తెలిపారు. ఓవైపు అధికారంలోకి వచ్చేందుకు ఆయా ప్రాంతీయ పార్టీలు ఇచ్చే హామీలు సంక్షేమ నీకే సరిపోవడం లేదని ఇక అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. కేంద్రం ద్రవ్య లోటును పూడ్చేందుకు కోత పెట్టడం సరికాదని ఆ ఆలోచన విరమించుకోవాలని ఆయన కోరారు. వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు కేటాయించాలని గతంలో కేంద్రం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. జీఎస్టీ అమలు వచ్చాక ఆయా రాష్ట్రాలు సొంతంగా పన్నులు వేసుకునే నిధులను పొందే సౌలభ్యం లేకుండా పోయిందని, విపత్తులు వచ్చే సమయంలో కేంద్రం నుండి గతంలో మాదిరిగా పెద్దగా సాయం ఇప్పుడు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆదాని – అంబానీల సేవలో నాడు జగన్, నేడు చంద్రబాబు

## బడ్జెట్ లో కర్నూలు జిల్లాకు తీరని అన్యాయం

**ఇరిగేషన్ ప్రాజెక్టులకు అరకొర నిధులు**

**పేదలకు పట్టణ ప్రాంతాలో రెండుసెంట్లు - గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వాల్సిందే... కె రామకృష్ణ**

కర్నూలు ప్రతినిధి మార్చి 06 (రిపబ్లిక్ న్యూస్) నేడు సీఎం చంద్రబాబునాయుడు నాడు జగన్ మోహన్ రెడ్డిలు ఆదాని- అంబానీలలో సేవలో తరిస్తున్నారని, బడ్జెట్లో కర్నూలుజిల్లాకు తీరని అన్యాయం చేశారని, ఇరిగేషన్ ప్రాజెక్టులకు అరకొర నిధులు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ప్రభుత్వంను విమర్శించారు. గురువారం సీఆర్ భవన్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ అధికారంలో చంద్రబాబునాయుడు, నాడు 5 సంవత్సరాలు అధికారంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి లు ఇరువురు కూడా ఆదాని- అంబానీల సేవలో తరిస్తున్నారని, రాష్ట్రంలోని అనేక పోర్టులు వారికి అప్పగించారన్నారు. బడ్జెట్ సమావేశాల్లో ప్రజా సమస్యలపై చర్చలే జరగడం లేదన్నారు. కూటమిలో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీలు అధికారంలో ఉండగా ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ గైరు హాజరు కావడం వలన చర్చలు జరగడం లేదన్నారు.రాష్ట్రం దివాళ తీసిందని, అప్పుల్లో ఉందని ఒకవైపు చెప్పుతూనే బహుబలి బడ్జెట్ బడ్జెట్ ప్రవేశ పెట్టారన్నారు. కానీ లోటు ఎలా తీరుస్తారో, చెప్పలేదన్నారు. బడ్జెట్లో ఇరిగేషన్ కు నిధులేవి ...... రాష్ట్రంలో వ్యవసాయంపై 62శాతం జీవనం సాగిస్తుంటే బడ్జెట్లో వ్యవసాయంకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఇరిగేషను మొత్తం బడ్జెట్లో కనీసం 10 శాతం నిధులు కేటాయించలేదన్నారు. గురురాఘవేంద్రకు 34 కోట్లు, వేదవతి, ఆర్డీఎస్, ఎల్ఎల్ సీ కి 35 కోట్లు మాత్రమే కేటాయించారని ఇంత అద్వాన్నంగా నిధులు కేటాయిస్తే ఈ ప్రాజెక్టులు



పూర్తి కావడానికి మరో 30 నం పడుతుందన్నారు.. కర్నూలుజిల్లా దక్షిణ భారతదేశంలో అత్యంత వెనుకబడిన జిల్లాగా గుర్తింపు పొందిందన్నారు. జిల్లాలో వలసలు పెరిగి పోయాయన్నారు.అధిక నిధులు కేటాయించి పెండింగ్లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేయాలని రాష్ట్రవ్యాప్తంగా అందోళలు చేస్తామని . హెచ్చరించారు.

ఎన్నికల వాగ్దానం తుంగలో తొక్కారు..... ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు అయినా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు పట్టణ ప్రాంతాలో రెండుసెంట్లు గ్రామీణప్రాంతాల్లో మూడు సెంట్ల నివాసస్థలం ఇస్తామని టిడ్కో గృహాలు లబ్దిదారులకు అప్పగిస్తానని హామీ ఇచ్చి నేడు బడ్జెట్లో కనీసం 10వేల కోట్లు కేటాయించ లేదన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానంను తుంగలో తొక్కారన్నారు. చంద్రబాబునాయుడు దేశ జనాభా పెంచాలని ఎక్కువ మంది సంతానంను కనాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు నేడు ప్రపంచంలో జనాభాలో భారతదేశం మొదటి స్థానంలో ఉందన్నారు. 146కోట్ల జనాభా ఉందన్నారు. పేదరికంలో కూడా భారతదేశం మొదటి స్థానంలో ఉందని అయితే చంద్రబాబునాయుడం జనాభా పెంచాలని ఎలా చెపుతారని ప్రశ్నించారు. ఉన్న జనాభాకు నరైన మౌళిక వసతులు. లేక ఇబ్బందులు పడుతున్నారని. రైతులు అప్పులతో ఆత్మహత్యలకు పొల్పడుతున్నారని, నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా చర్చజరగాల్సిన అదనరం ఉందన్నారు. క్రిష్ణా నది నీటిని విభజన సమయంలో కేటాయించిన విధంగా వాడుకోవాలన్నారు. రెచ్చకొట్టే ప్రకటనలు ఎవరూ కూడా చేయకుడదని, ఏపీతో పాటు తెలంగాణా, కర్నాటక రాష్ట్రాలు పరస్పర సహకారంతో వ్యవహరించాలన్నారు. రాజకీయంగా సిద్ధాంత పరంగా ఒకరి పై మరోకరు విమర్శలు చేసుకోవచ్చని. వ్యక్తి గత దూషణలు చేసుకోవడం, కుటుంబాలను రాజకీయాల్లోకి లాగడం సమంజసం కాదన్నారు. వైసీపీ అధికారంలో ఉండగా పోసాని మురళీకృష్ణ చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ ను దూషించడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. వైసీపీ అసెంబ్లీకి హాజరై ప్రజల తరుపును మాట్లాడాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, సహాయ కార్యదర్శి ఎన్ మునెప్ప, సీనియర్ నాయకులు కె జగన్నాధం నగర కార్యదర్శి పీ రామకృష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జే చంద్రశేఖర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## పోసాని మురళి కృష్ణ పై కక్ష్య సాధింపు చర్యలు ఆపాలి:సుభాష్ చంద్రబోస్




కర్నూలు ప్రతినిధి మార్చి 06( రిపబ్లిక్ న్యూస్) కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తప్పుడు కేసులు పెట్టి వైసీపీ నాయకులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వైసీపీ నాయకులు కర్నూలు గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ సుభాష్ చంద్రబోస్ అన్నారు. నగరంలోని జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న లైన్స్ క్లబ్ లో ఒకే అంశం- పలు పోలీసు స్టేషన్ లలో కేసులు సమంజసమా అనే అంశంపై మేధవులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ ఆధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో న్యాయవాదులు, ప్రజా సంఘల నాయకులు పాల్గొని ప్రస్తుత పరిస్థితులపై చర్చించినారు. సినీ నటుడు పోసాని కృష్ణ మురళి పై ఒకే కేసులో రాష్ట్ర వ్యాప్తంగా పలు పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం సరికాదని న్యాయవాదులు తెలిపారు. సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని వైసీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. పోసాని పై కక్ష్య సాధింపు చర్యలు జరుగుతున్నాయన్నారు. నిజంగా తప్పు చేసిన వారిపై కేసులు పెట్టొచ్చని చిన్న కేసులకు సైతం పెద్ద శిక్షలు విధించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వెంటనే కక్ష్య సాధింపు చర్యలు మానాలని కోరారు

# వెనకబడిన విద్యార్థులను గుర్తించండి



**నందికొట్కూరు, ప్రతినిధి మార్చి0 6( రిపబ్లిక్ న్యూస్)** పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచాలని నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి పి జనార్దన్ రెడ్డి అన్నారు. గురువారం నంద్యాల జిల్లా నందికొట్కూరు మండల పరిధిలోని కొణిదేల జిల్లా పరిషత్ పాఠశాలను డీఈఓ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డీఈఓ విద్యార్థులతో సమావేశమై పరీక్షలు సమీపిస్తున్నాయని మంచిగా చదువుకొని ప్రతి సబ్జెక్టులో కూడా మంచి మార్కులు వచ్చే విధంగా పరీక్షలు బాగా రాయాలని ఆయన విద్యార్థులకు సూచించారు.మీకు ఏమైనా అసందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని విద్యార్థులకు సూచిస్తూ వారితో మాట్లాడారు.విద్యార్థులు ఏఏ సబ్జెక్టుల్లో వెనకబడి ఉన్నారో వారిని గుర్తించి విద్యలో వారు ఇంకా ముందడుగు వేసే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.అదే విధంగా ఆరోగ్యం పట్ల మరియు మధ్యాహ్న భోజన పథకంలో ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలనే వాటి గురించి వివరించారు.భోజనములో మెనూ ప్రకారం నాణ్యతగా ఉండాలని ఉపాధ్యాయులకు మరియు వంట నిర్వాహకులకు సూచించారు. కెమిస్ట్రీ ల్యాబ్ మరియు క్రీడామైదానాన్ని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఎంఈఓ సుభాన్,పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీరామ చంద్రమూర్తి మరియు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# విషపూరితమైన బాలీవుడ్ ని వదిలేశా

## : ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్



హిందీ సినీ రంగంపై ప్రముఖ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. విషపూరితంగా మారిన బాలీవుడ్ ను తాను వదిలేశానని ఆయన స్పష్టం చేశారు. బాలీవుడ్ కేవలం బాక్సాఫీస్ నంబర్లనే చూస్తోందని... క్రియేటివిటీకి అతి తక్కువ ప్రాధాన్యతను ఇస్తోందని దుయ్యబట్టారు. ప్రతి ఒక్కరూ అవాస్తవిక లక్ష్యాలను పెట్టుకుంటున్నారని... రూ. 500 కోట్లు లేదా రూ. 800 కోట్లు వసూలు చేసే సినిమాలను నిర్మించాలనుకుంటున్నారని అన్నారు. బాలీవుడ్ లో సృజనాత్మకత చచ్చిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన సొంత బాలీవుడ్ పరిశ్రమ పరిస్థితిని చూసి తాను ఎంతో అసంతృప్తి చెందుతున్నానని అనురాగ్ కశ్యప్ చెప్పారు. క్రియేటివిటీకి ప్రాధాన్యత లేని బాలీవుడ్ లో తాను ప్రయోగాలు చేయలేనని అన్నారు. బాలీవుడ్ లో అందరూ లాభాలను మాత్రమే చూస్తున్నారని చెప్పారు. 'నా మార్జిన్ ఎంత... నేను నష్టపోతానేమో... ఈ సినిమా వద్దు' అని బాలీవుడ్ నిర్మాతలు అంటుంటారని విమర్శించారు. సినిమా షూటింగ్ ప్రారంభంకావడానికి ముందు నుంచే సినిమాను ఎలా సేల్ చేయాలని ఆలోచిస్తుంటారని దుయ్యబట్టారు. దీనివల్ల మంచి సినిమా తీయాలనే ఆసక్తి కూడా చచ్చిపోతోందని అన్నారు. అందుకే తాను బాలీవుడ్ ని వదిలేయాలని నిర్ణయించుకున్నానని చెప్పారు. వచ్చే ఏడాది తాను ముంబైని వదిలి వెళతానని అన్నారు. సినిమాల విషయానికి వస్తే... టాలీవుడ్ లో అడివి శేష్, మృణాళ్ ఠాకూర్ జంటగా నటించిన చిత్రంలో అనురాగ్ కశ్యప్ కీలక పాత్రను పోషించారు. ఈ సినిమా తెలుగు, హిందీ భాషల్లో విడుదల కాబోతోంది. విడుదల తేదీని ఇంకా ప్రకటించాల్సి ఉంది. మరోవైపు, అనురాగ్ కశ్యప్ బెంగళూరుకు షిఫ్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

# సాయిపల్లవి తరువాత రుక్మిణీ వసంత్



సాయిపల్లవి... మంచి నటి... అంతకు మించిన డాన్సర్. తెలుగు సినిమా అభిమానులు హీరోల డాన్సుల గురించి మాత్రమే కాకుండా తన డాన్స్ గురించి మాట్లాడుకునేలా చేసిన ఆర్టిస్ట్. అటు మోడ్రన్ స్టెప్పులు... ఇటు క్లాసికల్ డాన్సుల విషయంలో ఆమె వేగాన్ని అందుకోవడం మిగతా హీరోయిన్స్ కి చాలా కష్టమైన విషయమే. పద్ధతికి పట్టుచీర కట్టినట్టుగా కనిపించే సాయిపల్లవి, తాను పోషించిన ప్రతి పాత్రకు ఒక పవిత్రతను తీసుకొస్తుంది. అయితే సాయిపల్లవి అన్నిరకాల పాత్రలు చేయదు. ఆమె ఎంచుకునే పాత్రలు బలమైనవిగా... విభిన్నమైనవిగా ఉంటాయి. ఏదైనా ఒక పాత్ర గురించిన ప్రస్తావన వస్తే, ఈ పాత్ర సాయిపల్లవి అయితే బాగుంటుందని ఆడియన్స్ చెప్పే పరిస్థితి వచ్చేసింది. ఆమె కోసం కొన్ని కథలను .. పాత్రలను డిజైన్ చేస్తూ ఉండటంతో సాయిపల్లవి బిజీ అయిపోయింది. అందువలన సాయిపల్లవి స్థానంలో ఎవరిని తీసుకోవాలా అనే ఆలోచన చేస్తున్న మేకర్స్ కి ఇప్పుడు కనిపిస్తున్న ఒకే ఒక ఆప్షన్ రుక్మిణీ వసంత్. రుక్మిణీ వసంత్ బెంగుళూర్ బ్యూటీ. గ్లామర్ క్వీనేమీ కాదు... కానీ సాయిపల్లవి మాదిరిగానే ఏదో తెలియని ఆకర్షణ ఉంటుంది. కట్టూ... బొట్టూ... నవ్వు... నడక... ఇవన్నీ చూస్తే మన పక్కింటి అమ్మాయిలా అనిపిస్తుంది. 'సప్తసాగరాలు దాటి' సినిమాతో యూత్ కి కనెక్ట్ అయిన ఈ సుందరి.. భగీరా, భైరతి రణగళ్ సినిమాలతో మరింత క్రేజ్ ను సొంతం చేసుకుంది. ఆ సినిమాల అనువాదాలతో తెలుగు ప్రేక్షకులకు కూడా చేరువైంది. సాయిపల్లవి కుదరదని చెప్పిన ప్రాజెక్టులు రుక్మిణి వైపు వెళుతున్నట్టుగా టాక్. నటన ప్రధానమైన పాత్రలకు ప్రాధాన్యతనిచ్చే రుక్మిణీ, తెలుగులో నిలదొక్కుకుంటుందేమో చూడాలి మరి.




# ఓటీటీకి మలయాళ మిస్టరీ థ్రిల్లర్!

మలయాళ సినిమాల పట్ల ఇతర భాషా ప్రేక్షకులకు ఆసక్తి పెరిగిపోయింది. అందువలన ఓటీటీ ద్వారా వస్తున్న మలయాళ సినిమాలకు మంచి ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో 'ది సీక్రెట్ ఆఫ్ ఉమెన్' సినిమా పట్ల అందరూ కుతూహలంతో ఉన్నారు. అలాంటి ఈ సినిమా త్వరలో 'సన్ నెక్స్ట్' ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది. అందుకు సంబంధించి అధికారిక ప్రకటన వచ్చేసింది. ఈ సినిమాకి ప్రజేష్ సేన్ కథ .. స్క్రీన్ ప్లే అందించడమే కాకుండా, దర్శక నిర్మాతగాను వ్యవహరించాడు. నిరంజన అనూప్ .. అజూ వర్గీస్ .. శ్రీకాంత్ మురళి ప్రధానమైన పాత్రలను పోషించారు. జీనా – సెంథిల్, ఎల్డో – షీలా అనే రెండు జంటల మధ్య ఈ కథ నడుస్తుంది. వారి మధ్య ఉన్న సంబంధం ఏమిటి? అనుబంధం ఏమిటి? అనేది కథ. ఓటీటీ సినిమాల ద్వారా అజూ వర్గీస్ .. శ్రీకాంత్ మురళి .. నిరంజనా అనూప్ .. ఈ ముగ్గురూ కూడా ఇతర భాషా ప్రేక్షకులకు సుపరిచితులే. త్వరలోనే సన్ నెక్స్ట్ వారు స్ట్రీమింగ్ డేట్ సనౌన్స్ చేయనున్నారు. మిస్టరీ థ్రిల్లర్ జోనర్లో నడిచే ఈ కథ ప్రేక్షకులకు ఎంతవరకూ కనెక్ట్ అవుతుందనేది చూడాలి.

## జాన్వీ కపూర్ పుట్టిన రోజు సందర్భంగా

# ఆర్‌సి16 టీం నుంచి స్పెషల్ పోస్టర్

అందాల తార జాన్వీ కపూర్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి ఆర్‌సి16లో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఉప్పెన మూవీతో బాక్సాఫీస్ షేక్ చేసిన బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. నేడు (మార్చి 6) జాన్వీ కపూర్ పుట్టినరోజు సందర్భంగా ఆర్‌సి16 టీం స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. జాన్వీ కపూర్‌కు శుభాకాంక్షలను తెలియజేస్తూ మేకర్స్ సెట్ నుండి ఆమె స్టిల్‌ను రిలీజ్ చేశారు. అయితే ఇది బిహైండ్ ది సీన్‌కు సంబంధించిన స్టిల్. ఇది అఫీషియల్ లుక్ కాదు అని టీం క్లారిటీ ఇచ్చింది. మొదటి షెడ్యూల్ సమయంలో మైసూర్‌లో క్లిక్ చేసిన సాధారణ ఫోటో అని స్పష్టం చేశారు. జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్ వచ్చినప్పుడు అందరూ మెస్మరైజ్ అవుతారని టీం అంచనాలు పెంచేసింది. నవంబర్ 2024లో మైసూర్‌లో జరిగిన మొదటి షెడ్యూల్‌లో జాన్వీ కపూర్ పాల్గొన్నారు. హైదరాబాద్‌లో తాజాగా ప్రారంభమైన కొత్త షెడ్యూల్‌లోనూ జాన్వీ కపూర్ పాల్గొనబోతోన్నారు. ఈ షెడ్యూల్ 12 రోజుల పాటు కొనసాగుతుంది. హీరో, హీరోయిన్, ఇతర ఆర్టిస్టులపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ చిత్రంలో 'కరుణడ చక్రవర్తి' శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తుండగా, ప్రముఖ కెమెరామెన్ రత్నవేలు విజువల్స్ అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు %=జ%16ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నాయి.




## శ్రీకాంత్ నటవారసుడు

# బిగ్ ప్లానింగ్స్



టాలీవుడ్‌లో 100 సినిమాల నటుడు అవ్వడం అంటే ఆషామాషీ కాదు. అలాంటి అరుదైన ఫీట్ వేసాడు ప్రతిభావంతుడైన శ్రీకాంత్. ఆరంభం విలన్ వేషాలతో మొదలై, ఆ తర్వాత కొన్ని సహాయపాత్రల్లో మెరిసి, కథానాయకుడిగా ఎదిగిన శ్రీకాంత్ 100 పైగా చిత్రాల్లో నటించాడు. అతడికి మెగా అండదండలు పుష్కలంగా ఉండటం ప్రధాన బలం. మెగాస్టార్ చిరంజీవిని అన్నయ్య అని పిలవడమేగాక, చిరు సినిమాల్లో శ్రీకాంత్ నటించాడు. మెగా హీరోల సినిమాల్లో కీలక పాత్రలను పోషించాడు. శతాధిక చిత్రాల కథానాయకుడు శ్రీకాంత్ తన కుమారుడు రోషన్ సినీకెరీర్ కోసం అద్భుత ప్రణాళికలు రచించారు. నిర్మలా కాన్వెంట్ సినిమాతో కెరీర్ ప్రారంభించిన రోషన్ ఆ తర్వాత పెళ్లి సంద-డిలో నటించాడు. ఈ రెండు సినిమాల్లో అతడి ఛామింగ్ లుక్స్, డ్యాషింగ్ యాటిట్యూడ్, నటన ఫ్యాన్స్ కు నచ్చాయి. ముఖ్యంగా టాలీవుడ్ లో మహేష్ తర్వాత అంత ఛామ్ ఉన్న కథానాయకుడిగాను రోషన్ కి గాళ్స్ లో ఫాలోయింగ్ ఉంది. అతడు నటించే ప్రతి సినిమాతో పరిణతి ని చూపాల్సి ఉంటుంది. ప్రస్తుతం రోషన్ కెరీర్ గురించి శ్రీకాంత్ పెద్ద ప్లానింగ్స్ తో ఉన్నారని సమాచారం. ఇప్పటికే వైజయంతి మూవీస్ లో స్పోర్ట్స్ డ్రామా- చాంపియన్స్ కోసం శ్రమిస్తున్న రోషన్, తదుపరి లింగుస్వామితో సినిమా చేయడానికి ఒప్పందం చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమాని చాలా తక్కువ సమయంలో పూర్తి చేసేలా ప్లాన్ చేసారు. రోషన్ తో సినిమాని పూర్తి చేసి తన మహాభారత్ ప్రాజెక్ట్ కోసం లింగుస్వామి ప్రణాళికలను సిద్ధం చేయాల్సి ఉంటుంది. అలాగే రోషన్ వరుస సినిమాలతో క్షణం తీరిక లేనంత బిజీ కానున్నాడని తెలిసింది. తెలుగులో నలుగురు దర్శకులు క్యూలో ఉన్నారు.. కొన్ని కథలు ఫైనల్ అవుతున్నట్టు తెలిసింది. వీటి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. రోషన్ నటించిన క్రీడా నేపథ్య సినిమా %-%చాంపియన్స్%-% ఈ ఏడాది విడుదల కానుంది.

# అందం ఉంది .. అలాంటి పాత్ర మళ్లీ ఒకటి

తెలుగు తెరకి నాజూకైన అందాన్ని పరిచయం చేసిన అతి కొంతమంది కథానాయికలలో ఆషికా రంగనాథ్ ఒకరు. తమలపాకు లాంటి కోమలత్వానికి ఆమె కొలమానంగా కనిపిస్తుంది. కాలేజ్ చదువు పూర్తి కాగానే ఈ కన్నడ బ్యూటీ 2016లో ఓ కన్నడ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. పాలరాతి శిల్పానికి ప్రాణం పోసినట్టుగా ఉన్న ఈ సౌందర్యరాశికి అక్కడి ప్రేక్షకులు నీరాజనాలు పట్టారు. దాంతో అక్కడ ఆమె వరుస సినిమాలు చేసుకుంటూ వెళ్లింది. కన్నడలో ఆషికా చాలామంది కుర్రాళ్ల ఆరాధ్య దేవతగా మారిపోయింది. దాంతో తెలుగు .. తమిళ భాషల నుంచి కూడా అవకాశాలు రావడం మొదలైంది. కన్నడతో పాటు తెలుగు .. తమిళ భాషల్లో చేయడం మొదలుపెట్టింది. అయితే తెలుగులో చేసిన 'నా సామిరంగ' మాత్రమే చెప్పుకోదగిన హిట్ గా నిలిచింది. ఆమె అందచందాలకు .. హావభావాలకు ఇక్కడి కుర్రాళ్లు కూడా గతంలోని తమ ఫేవరెట్ హీరోయిన్స్ ను మరిచిపోయారు. 'నా సామిరంగ' హిట్ తరువాత ఈ సుందరి జోరు పెరుగుతుందని చాలామంది అనుకున్నారు .. కానీ అలా జరగలేదు. ప్రస్తుతం ఆమె చేతిలో కన్నడ మూవీ 'గతవైభవ' ఉంది. అలాగే తమిళంలో కార్తి జోడీగా చేసే 'సర్దార్ 2' ఉంది. ఈ రెండు సినిమాలు హిట్ అయితే ఆమె కెరియర్ కి కొంతకాలం పాటు ఢోకా ఉండదనే చెప్పాలి. తెలుగులో 'విశ్వంభర' చేస్తున్నప్పటికీ, ఆ పాత్రకి గల ప్రాధాన్యత ఏమిటనేది తెలియదు. అందువలన 'నా సామిరంగ' సినిమాలో వంటి పాత్ర మరొక్కటి పడితే ఈ బ్యూటీ గ్రాఫ్ పుంజుకుంటుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.



# రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలి

## రసాయనక ఎరువులు, క్రిమిసంహారక మందులకు స్వస్తి చెప్పండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల ప్రతినిధి, మార్చి 06, రిపబ్లిక్ న్యూస్ :- జిల్లాలోని రైతులందరూ ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి విజ్ఞప్తి చేశారు. గురువారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ లో రైతు సాధికారిక సంస్థ - ప్రజాభాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని రైతు సంఘాల సభ్యులను, రైతులను ప్రోత్సహించారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఉద్యానవన శాఖ అధికారి నాగరాజు, జిల్లా పట్టు పరిశ్రమల అధికారి పరమేశ్వరి, కెవికే సైంటిస్ట్ బాలరాజు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి తదితర వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గ చూపేందుకు ముందుకు రావాలని సూచించారు. రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వల్ల సారవంతమైన భూమి నిస్తారమై పోవడమే కాకుండా మనిషి ఆరోగ్యం కూడా దెబ్బ తినే సందర్భాలు అనేకం ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రధానంగా కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతిని మానవ జీవిత కాలం త్వరగా ముగిసిపోయే అవకాశాలున్నాయన్నారు. ఆహారపు అలవాట్లు సరిగ్గా పాటించకపోతే భవిష్యత్తులో భావితరాల వారు తీవ్ర అనారోగ్య ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం ఏర్పడుతుందన్నారు. పూర్వపు రోజుల్లో మట్టి పాత్రల్లో ఆహార పదార్థాలు వండి సేవించే వారని, ప్రస్తుత రోజుల్లో ప్రెషర్ కుక్కర్లలో ఆహార పదార్థాలు వండడం వల్ల సంబంధిత మెటల్ నెమ్మదిగా ఆహార పదార్థాల్లో చేరి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం వల్ల శారీరక



దృఢత్వంతో పాటు అనారోగ్య పరిస్థితులు దరిచేరవన్నారు. ప్రకృతి వ్యవసాయంలో శ్రమ అధికంగా ఉన్నప్పటికీ తక్కువ పెట్టుబడితో పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని రైతులందరూ ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించే స్థాయికి రావాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు వేల్యూ ఎడిషన్ జత చేసి బ్రాండింగ్ తో మార్కెటింగ్ సౌకర్యం కలిగిస్తే అధిక లాభాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రానున్న రోజుల్లో నాణ్యమైన ఉత్పత్తులతో పాటు బ్రాండింగ్ ఇవ్వగలిగే స్థాయికి జిల్లా రైతులు రావాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 1633అంగన్వాడీ కేంద్రాలు, 86 సంక్షేమ వసతి గృహాల ఆవరణలో కిచెన్ గార్డులు ఏర్పాటు చేసి ఆకుకూరలు పెంచి ఆహార పదార్థాల్లో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నంద్యాలను ప్రకృతి వ్యవసాయ జిల్లాగా మార్చేందుకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంపై అధికారులు, శాస్త్రవేత్తలు వ్యవసాయ విధానాల పద్ధతులపై అవగాహన కల్పించారు.

అంతకుముందు ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరిస్తున్న రైతులు బాల మద్దిలేటి, పగడం వెంకటేశ్వర్లు, మార్తమ్మ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో దేశవాళి వరి విత్తనాల్లో ఎన్నో పోషక విలువలు ఉన్నాయన్నారు. పిల్లాయి సాంబ, పొంగారు పొంగారు రైస్, మైసూర్ మల్లిక చిట్టి, చిట్టి ముత్యాలు, కాలనమ్మ , శివుని సాంబ తదితర పదిరకాల దేశవాళి విత్తనాల గురించి రైతులకు వివరించారు. జిల్లాలో విలేజ్ మాల్ ఏర్పాటు చేస్తే అన్ని రకాల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు. అంతకుముందు ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కలెక్టర్ పరిశీలించారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టాం

### జిల్లాలో 69 సెంటర్లలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, ప్రతినిధి మార్చి 06(రిపబ్లిక్ న్యూస్) ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలియజేశారు.గురువారం ఉదయం స్థానిక ఉస్మానియా కళాశాల లో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 1వ తేది శనివారం నుండి ప్రారంభమైన ఇంటర్ పరీక్షల కోసం 69 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షల్లో 45,325 (మొదటి సంవత్సరం 23,098, రెండవ సంవత్సరం 22,227) మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .. అదే విధంగా పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు..కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా







నంద్యాల ప్రతినిధి, మార్చి, 06, రిపబ్లిక్ న్యూస్ :- మహిళల్లో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి వ్యాపార రంగంలో స్థిరపడితే మరి కొంతమంది మహిళలకు ఉపాధినిచ్చే అవకాశాలుంటాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన చిరు వ్యాపారుల ప్రదర్శన, విక్రయ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో వారం రోజుల పాటు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా మొట్టమొదటి రోజు నుండి ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకొని ఆడబిడ్డ పుట్టిన వెంటనే ఒక మొక్క నాటడం లాంటి కార్యక్రమాలు కూడా చేపట్టామన్నారు. మహిళల్లో ఉన్న తపన, శక్తితో పాటు నైపుణ్యం తోడైతే పారిశ్రామికంగా ముందుకు వచ్చే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న సొసైటీలో మహిళలు వారికి ఉన్న భాదాలను అధిగమించి విజయాలు సాధించిన వారున్నారన్నారు. సమస్యల్లో ఉన్న మహిళలను స్వశక్తితో పైకి రావడానికి చేయూతను ఇవ్వాలన్నారు. పట్టణంలోని మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. తద్వారా మరి కొంతమంది మహిళలకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. మహిళా చిరు పారిశ్రామిక వేత్తలు ఎంతో నాణ్యతతో ఉత్పత్తులను తయారు చేసి చక్కటి మార్కెటింగ్ సౌకర్యం కల్పించి చేపట్టిన వృత్తిని లాభదాయకంగా మార్చుకొని మరి కొంత మందికి ఉపాధి కల్పించడం చాలా సంతోషకరమన్నారు. ఇదే తరహాలో మరింత మందికి స్ఫూర్తినిచ్చి చేయూతనందిస్తే రానున్న మహిళా దినోత్సవం నాటికి ఇంకా పెద్ద ఎత్తున మహిళలు పారిశ్రామిక వేత్తలుగా మారే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి లీలావతి, పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి మెప్మా పిడి నాగ శివలీల తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి అన్నప్రసాదంలో మసాలవడ

### లాంఛనంగా ప్రారంభించిన టిటిడి



తిరుమల, మార్చి, 06, రిపబ్లిక్ న్యూస్ :-

శ్రీవారి దర్శనానికి తిరుమలకు వెళ్లే భక్తులు అన్నప్రసాదాన్ని మహా ప్రసాదంగా స్వీకరిస్తారు.. ఇప్పుడు శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం మరో శుభవార్త చెప్పింది.. తిరుమలలో భక్తులకు ఉచితంగా అందించే అన్నప్రసాదంలో మసాలా వడను చేర్చింది. తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో భక్తులకు వడ ప్రసాదం అందించే కార్యక్రమాన్ని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరిలతో కలిసి అధికారికంగా ప్రారంభించారు. ఇప్పటికే శ్రీవారి అన్నప్రసాద మెనులో మసాలా వడను చేర్చింది టీటీడీ.. అవి ఇప్పటి వరకు కొంతమందికే అందుతుండగా.. గురువారం నుంచి పూర్తిస్థాయిలో అమల్లోకి తెచ్చారు..ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. తాను టీటీడీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత, అన్నప్రసాద మెనూలో భక్తులకు అదనపు వస్తువును వడ్డించే ఆలోచనను ముందుకు తెచ్చాను అన్నారు.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినప్పుడు, ఆయన ఆ ఆలోచనకు అంగీకరించి ఆమోదించారని గుర్తుచేసుకున్నారు.. ఆలయ నిర్వహణలో ఇప్పటికే అధిక నాణ్యత గల పదార్థాలతో భక్తులకు అన్నప్రసాదాలను అందిస్తున్నట్లు తెలియజేశారు. భక్తులకు వడ్డించే వడల తయారీలో పప్పు, పచ్చిమిర్చి, అల్లం, కరివేపాకు, కొత్తిమీర, పుదీనా మరియు సోంపులను ఉపయోగిస్తారని వెల్లడించారు.. తాను టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించాక అన్నప్రసాదం మెనూలో అదనంగా ఒక పదార్థం పెట్టాలని ఆలోచన నాకు కలిగింది.. నా ఆలోచనను సీఎం దృష్టికి తీసుకెళ్లాను, ఆయన అంగీకారంతో.. గారెలను ఇవాళ ప్రవేశపెట్టాం.. నాణ్యమైన దినుసులతో భక్తులకు రుచికరమైన అన్నప్రసాదాలను మా అధికారులు వడ్డిస్తున్నారు.. ప్రతీ రోజు ఉదయం 10:30 నుండి సా 4 గంటల వరకు ప్రతిరోజు 35 వేల గారెలను భక్తులకు వడ్డిస్తాం.. భవిష్యత్తులో ఈ సంఖ్యను మరింతగా పెంచి, భక్తులకు రుచికరమైన భోజనం అందిస్తామని ఎక్స్ లో పేర్కొన్నారు.

# మహిళా సాధికారతకు నిర్దేశించిన లక్ష్యాలపై దృష్టి పెట్టండి

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సక్రమంగా అమలు చేయండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల ప్రతినిధి, మార్చి, 06, రిపబ్లిక్ న్యూస్ :- మహిళా సాధికారతే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల లక్ష్యసాధనలో కుంటుపడితే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో డిఆర్డిఎ శాఖ ద్వారా అమలయ్యే కార్యక్రమాల ప్రగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ డిఆర్డిఎ శాఖ ద్వారా అమలవుతున్న అన్ని పారామీటర్ల సంక్షేమ పథకాల లక్ష్యసాధనలో పూర్తి స్థాయి దృష్టి పెట్టి జిల్లా ముందంజలో ఉండేలా కృషి చేయాలని ఎపిఎం, సిసిలను కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల మూడవ వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రిచే కలెక్టర్ కాన్ఫరెన్స్ ఉండనుందని లక్ష్య సాధనపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా మెరుగైన స్థానంలో ఉండేలా కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన లఖ్ పతి దిది, డ్రోన్ దిది లాంటి కార్యక్రమాల్లో ఎట్టి పరిస్థితుల్లో వెనుకంజలో ఉండకూడదన్నారు. బ్యాంక్ లింకేజ్, లఖ్ పతి, దిది కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యంలో ప్రగతి తక్కువగా ఉందని కలెక్టర్ ప్రశ్నిస్తూ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆశయాలకు తగ్గట్టుగా బాధ్యతలు నిర్వహించాలన్నారు. డిఆర్డిఎకు సంబంధించి ఉత్పత్తులు ఇంకా ఓఎన్డిసి సైట్ లో నమోదు కాలేదని, బ్యాంక్ లింకేజ్, ఉన్నతి, స్త్రీ నిధికి సంబంధించి రికవరీ శాతం, లోన్స్ రికవరీ శాతం తక్కువగా ఉందన్నారు. రానున్న పది రోజుల్లో కలెక్టర్స్ కాన్ఫరెన్స్ వున్న నేపథ్యంలో రాష్ట్రస్థాయిలో ఏ అంశాల మీద సమీక్ష చేస్తారో సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. అప్పటిలోగా లక్ష్యాల్లో పురోగతి కనిపించకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏదైతే రుణం తీసుకుంటారో తిరిగి చెల్లించిన మొత్తాన్ని బుక్ కీపర్స్ సజావుగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో స్వయం సహాయ సంఘాల మహిళలు తప్పనిసరిగా హాజరై పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపిఎం సీసీలను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, ఎపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం

## రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చుతాం : హోంమంత్రి వంగలపూడి అనిత



అమరావతి, మార్చి, 06, రిపబ్లిక్ న్యూస్ :- గంజాయి మాదక ద్రవ్యాల వినియోగంలో కూటమి ప్రభుత్వం సహించేదే లేదని హోంమంత్రి వంగలపూడి అని అన్నారు. ఏపీ శాసమండలిలో మాదక ద్రవ్యాల వినియోగంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని మొట్టమొదటి టార్గెట్‌గా పెట్టుకొని ముందుకు వెళ్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గంజాయి నియంత్రణ కోసం ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వంలో సీఎం ఇంటి దగ్గరే గంజాయి తాగి అత్యాచారం చేస్తే కనీసం నిందితులను గుర్తించే పరిస్థితి లేకుండా ఉన్నాయని మండిపడ్డారు. 2021 దేశ వ్యాప్తంగా 7 లక్షల 40 వేల గంజాయి దొరికితే అందులో 2 లక్షల గంజాయి ఏపీలో పట్టుపడిందని వెల్లడించారు. డ్రోన్ కార్పొరేషన్‌తో డ్రోన్‌లు వాడకం తీసుకొచ్చామని తెలిపారు. డ్రోన్ వస్తే పోలీసులు వస్తారని అనేక ప్రాంతాల్లో స్వయంగా గంజాయి పండిస్తున్న వాళ్లే ధ్వంసం చేసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. గంజాయి సాగు అనేది 90% వరకు తగ్గిపోయిందని తెలిపారు. నార్కోటిక్ చట్టం ప్రకారం సాగు చేసిన, అమ్మిన, దానిని ప్రేరేపించిన, దానిని ఉపయోగించిన గంజాయి విషయంలో కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. అనేక మంది వెనుకబడిన వర్గాల పిల్లలు ఈ కేసుల్లో ఇరుక్కున్న మాట వాస్తవమన్నారు. అన్ని డిపార్ట్‌మెంట్లలో గంజాయి నియంత్రణపై కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గంజాయి నియంత్రణలో భాగంగా ఆస్తులు జప్తు కూడా చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటి కొకైన్ కేసు కూటమి ప్రభుత్వంలో కాదని.. 2021లో వైజాగ్‌లో మూడు గ్రాములకు సంబంధించి కొకైన్ కేసు నమోదు జరిగిందని చెప్పారు. 2025లో గుంటూరులో కొకైన్ కేసు నమోదు చేశామన్నారు. డ్రగ్ కంట్రోల్.. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లతో కోఆర్డినేషన్ చేస్తున్నామన్నారు. గంజాయికి అలవాటు పడిన వారిని మత్తు పదార్థాలకు బానిసలైన వారిని డీ అడిషన్ సెంటర్లకు పంపిస్తున్నామన్నారు. ఏపీలో సాగు తగ్గిన తర్వాత ఒడిస్సా నుంచి ఏపీకి ఎక్కువగా ట్రాన్స్‌పోర్టు అవుతుందన్నారు. 70 వేల కిలోల గంజాయిని ఒడిస్సా నుంచి వస్తున్న నేపథ్యంలో పట్టుకోవడం జరిగిందని.. దానిని స్మాష్ చేయడం జరిగిందన్నారు. ఒడిస్సా ప్రభుత్వంతో కూడా ఒక కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ, తమిళనాడు ప్రభుత్వాలతో కూడా కోఆర్డినేషన్ మీటింగ్లు ఏర్పాటు చేస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com